www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
08 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:331

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

## రైతుకు బాసటగా నిలిచిన జన నేత 'కోమటిరెడ్డి'

- వెంకన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నదాతలు
- కోమటిరెడ్డి అల్టిమేటంకు దిగివచ్చిన విద్యుత్‌శాఖ
- రాష్ట్ర వ్యాప్తంగా 15 గంటల విద్యుత్‌సరఫరా



..మిగతా |2| లో



# రచ్చకెక్కిన మెదక్ బీఆర్ఎస్ విభేధాలు..

### అమ్మవారి సమక్షంలో తడిబట్టలతో ప్రమాణాలు

### ఎదుగుదలను చూసి ఓర్వలేకే అవినీతి ఆరోపణలు

### ఎమ్మెల్యే భర్త దేవేందర్రెడ్డి

### తాము చేసిన ఆరోపణాలన్నీ వాస్తవమంటున్న అసమ్మతి నేతలు

**మెదక్,విశాలభారతి:**

మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడు పాయల వనదుర్గా భవానీమాత దేవాలయానికి సంబంధించి కోట్ల విలువైన దుర్గామాత బంగారం, వెండిని.. ఆలయ ఈవో ఇంటికి తీసుకెళ్లారనే ఆరోపణలు అధికార బీఆర్ఎస్ పార్టీలో దుమారం రేపుతోంది. ఈ సంఘటన నేపథ్యంలో ఆలయ బంగారం, వెండి తరలింపులో.. స్థానిక ఎమ్మెల్యే భర్త దేవేందర్రెడ్డి పాత్ర ఉందని.. ప్రతిపక్షాలతో పాటు, సొంత పార్టీకి చెందిన కొందరు నేతలు ఆరోపిస్తున్నారు. ప్రతి ఏటా ఆలయానికి వస్తున్న ఆదాయ గణాంకాల్లో పారదర్శకత లేకుండా.. నిధుల వినియోగం, అవినీతికి పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడంతో ఈ వ్యవహారం రాజకీయరంగు పులుముకుంది. ఈ నేపథ్యంలో ఇటు దేవేందర్ రెడ్డి, అటు అసంతృప్త నేతలు పోటా పోటీగా సవాల్ విసురుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మొదటగా అసంతృప్త లీడర్లు చేసిన ఆరోపణలపై స్పందించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి భర్త దేవేందర్రెడ్డి.. గురువారం ఏడుపాయల వచ్చి మంజీరా నదిలో స్నానమాచరించి తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని.. తడిబట్టలతో వనదుర్గా మాత ముందు ప్రమాణం చేశారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేకే కొంతమంది కుట్రపూరితంగా అవినీతి ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఏడుపాయల విషయంలో ముఖ్యమంత్రి తనకు ఎలాంటి చివాట్లు పెట్టలేదని స్పష్టం చేశారు.

మరోవైపు అతనిపై ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ అసమ్మతి నాయకులు.. రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గంగ నరేందర్,

..మిగతా |2| లో



## జూనియర్ లెక్చరర్ నియామక పరీక్ష హాల్ టికెట్లు విడుదల

**హైదరాబాద్,విశాలభారతి:**

తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1392 జూనియర్ లెక్చరర్ల నియామక రాత పరీక్షలు సెప్టెంబర్ 12 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు అక్టోబర్ 3 వరకు కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో జేఎల్ పరీక్ష హాల్ టికెట్లను గురువారం టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. అభ్యర్థులు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కంప్యూటర్ ఆధారిత విధానంలో జేఎల్ పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 16 సబ్జెక్టులకు 11 రోజుల పాటు ఉదయం జనరల్ స్టడీస్ పేపర్, మధ్యాహ్నం సంబంధిత సబ్జెక్టు పేపర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) పరీక్ష తేదీలను ఇప్పటికే విడుదల చేసింది. మల్టీజోన్1లో 724, మల్టీజోన్2లో 668 పోస్టులను భర్తీ కానున్నాయి. కమిషన్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో జూనియర్ లెక్చరర్ పోస్టులకు ప్రకటన వెలువడటం ఇదే తొలిసారి

## ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 'హోంగార్డులను గుర్తించాలి'

- హోంగార్డు వ్యవస్థను ప్రభుత్వం అవమానిస్తోంది
- రవీందర్‌ను పరామర్శించిన కిషన్ రెడ్డి
- వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

**హైదరాబాద్,విశాలభారతి:**

కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డీఆర్‌డీఓ అపోలో ఆస్పత్రికి చేరుకుని పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఎటువంటి రాజకీయాలకు పాల్పడకుండా అతనికి న్యాయం చేయాలని కిషన్‌రెడ్డి తెలిపారు. హోంగార్డులు రోజుకు 16 గంటలు పనిచేస్తున్నారని..ఆ వ్యవస్థలో వారి శ్రమ దోపిడీ జరుగుతోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

హోంగార్డు వ్యవస్థను ప్రభుత్వం అవమానిస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హోంగార్డులను గుర్తించాలని అన్నారు. ప్రత్యేక బందోబస్తు సమయాల్లో హోంగార్డులకు ప్రత్యేక అలవెన్సులు ఇవ్వాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలిపారు. వారిని రెగ్యులర్ చేస్తామని కేసీఆర్ శాసనసభలో

..మిగతా |2| లో







## మనోధైర్యాన్ని నింపేందుకే జోడో యాత్ర

### కారు ఢిల్లీకి వెళ్లి కమలంగా మారుతోంది

### ఇండియా కూటమి పేరు పలకడం ఇష్టంలేకే భారత్‌గా మారుస్తున్నారు

### వారి నుంచి విముక్తి కలిగించింది వల్లభాయ్ పటేలే

### టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,విశాలభారతి:**

భారత్ జోడో యాత్ర జరిగి ఏడాది అయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సోమాజిగూడ రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి నెక్లెస్ రోడ్ ఇందిరమ్మ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి జోడో యాత్ర మొదలు పెట్టారన్నారు. వారికి సంఘీభావంగా దేశ ప్రజల మనోధైర్యాన్ని పెంచే విధంగా జోడో యాత్ర చేపట్టారన్నారు. 'నఫ్రత్ చోడో భారత్ జోడో' అనే సందేశాన్ని దేశ ప్రజలకు ఇచ్చారన్నారు. కోట్లాది ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు అండగా నిలబడ్డదన్నారు. బీజేపీ వల్ల ప్రజలకు ముప్పు ఏర్పడిందన్నారు. దీనికి మణిపూర్ అల్లర్లు నిదర్శనమన్నారు. దేశంలో ఆడపిల్లలకు రక్షణ లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్ ఛార్జ్ మాణిక్ రావ్ థాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు, వీహెచ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**కారు ఢిల్లీకి వెళ్లి కమలంగా మారుతోంది..**

నిజాం నవాబుల నుంచి తెలంగాణకు విముక్తి కలిగించింది కాంగ్రెస్ నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. విభజించి, పాలించు

..మిగతా |2| లో

## అధికార పార్టీ అక్రమాలను ఎండగట్టండి

### పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి..

### క్యాడర్‌కు తాను అండగా ఉంటానని భరోసా



**పాలకుర్తి, విశాల భారతి :**

నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్ పార్టీ అక్రమాలను ఎండగట్టాలని పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరులో నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ 'సోషల్ మీడియా' టీం ఆత్మీయ సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో, రైతు, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సోషల్‌మీడియాలో విస్తృతంగా షేర్‌చేయాలని కోరారు. పదేళ్లుగా నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని ఝాన్సీరెడ్డి అన్నారు. తాను 3 దశాబ్ధాలుగా

..మిగతా |2| లో

## ఎన్నికల వేళ.. పిట్టల దొర వింతలు

- పాలమూరు ఓట్ల కోసం అగచాట్లు
- సగం కూడా నిర్మాణ పనులు కాకుండానే ప్రారంభోత్సవాలు
- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

హైదరాబాద్ ,విశాలభారతి: పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ట్వీట్ చేశారు. సీఎం కేసీఆర్ పై నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వింతలు అన్నీ ఇన్నీ కావన్నారు. పాలమూరు జిల్లా ఓట్లు దక్కించుకునేందుకు చాలా అగచాట్లు పడుతున్నారంటూ మండిపడ్డారు. సగం కూడా నిర్మాణ పనులు కాకుండానే ప్రారంభోత్సవాలు చేస్తారట అని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ షర్మిల. పాలమూరు-రంగారెడ్డిని కేసీఆర్ సర్వనాశనం చేశారని ఆరోపించారు. భూ నిర్వాసితులకు అణాపైసా సాయం అందలేదని, కాలువలకు భూసేకరణ కూడా పూర్తి కాలేదన్నారు. 'ఎన్నికల

..మిగతా |2| లో





## 'మంత్రి పదవి అడ్డొస్తుంది.. లేదంటే తన్నేవాడిని'

### ఎర్రబెల్లి సంచలన వ్యాఖ్యలు

**వరంగల్, విశాల భారతి:** కాంగ్రెస్ నేతలపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం వరంగల్‌లో ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతల మాటలు వింటే కొట్టాలనిపిస్తోందన్నారు. మంత్రి పదవి అడ్డొస్తుంది.. లేదంటే తన్నేవాడిని అని ఘాటు వ్యాఖ్యలు

..మిగతా |2| లో

## ఇబ్రహీంపట్నం 'హస్తం' అభ్యర్థి ఎవరు?

- మల్‌రెడ్డి రంగారెడ్డికి మళ్లీ ఛాన్స్ఇస్తరా?
- గత ఎన్నికల అనుభవాలతో మార్చుతారా?
- టికెట్‌రేసులో టీపీసీసీ మెంబర్‌మర్రి నిరంజన్‌రెడ్డి
- నియోజకవర్గంలో క్లీన్ ఇమేజ్ నేతగా 'మర్రి'కి పేరు
- ఇప్పటికే నియోజకవర్గంలో ప్రచారంషురూచేసిన 'మర్రి'
- ఎల్బీనగర్‌నుంచి టికెట్ రేసులో మల్‌రెడ్డి రాంరెడ్డి
- రంగారెడ్డి అనర్హుడంటున్న ఉదయ్‌పూర్ డిక్లరేషన్!



పాలిట్రిక్స్ 3లో

# రైతుకు బాసటగా నిలిచిన జన నేత 'కోమటిరెడ్డి'

## వెంకన్నకు కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నదాతలు

## కోమటిరెడ్డి అల్టిమేటంకు దిగివచ్చిన విద్యుత్‌శాఖ

## రాష్ట్ర వ్యాప్తంగా 15 గంటల విద్యుత్‌సరఫరా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :**

'మా రైతుల కష్టం తెలిసిన జననేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి' అని తెలంగాణ రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో పంట పొలాలకు మూడు గంటల త్రీఫేజ్ కరెంటు మాత్రమే సరఫరా చేస్తున్నారని, పంటలు ఎండి పోతున్నాయని రైతులు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. నల్గొండ జిల్లాలోని మూటకొండూరుకు చెందిన విద్యాధర్‌రెడ్డి అనే కరెంటు సమస్యపై మీరు మాట్లాడాలని కోమటిరెడ్డికి మెసేజ్ పెట్టారు. దీనిపై వెంటనే స్పందించిన వెంకట్‌రెడ్డి ఆగస్టు 31న ప్రెస్‌మీట్ పెట్టి ప్రభుత్వం, విద్యుత్‌శాఖకు అల్టిమేటం పంపారు. ప్రభుత్వం చెప్తున్నట్లుగా రైతులకు 24 గంటలు కరెంట్‌సరఫరాను పునరుద్ధరించాలని, లేకపోతే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తానని హెచ్చరించారు. దీంతో దిగివచ్చిన విద్యుత్‌శాఖ ఈ నెల 4వ తేదీ నుంచి తిరిగి 15 గంటలు సరఫరా చేస్తోంది. దీంతో రైతు విద్యాధర్‌రెడ్డితో పాటు తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్ తో పాటు పలు జిల్లాల రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.




# రచ్చకెక్కిన మెదక్ బీఆర్‌ఎస్ విబేధాలు..

**మొదటిపేజీ తరువాయి**

చిన్న శంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి, న్యాయవాది జీవన్రావ్ తదితరులు తమ మద్దతు దారులతో తరలి వచ్చి.. స్థానికి ఎమ్మెల్యే భర్తపై తాము చేసిన ఆరోపణాలన్నీ వాస్తవమని.. మంజీరా నదిలో స్నానాలు చేసి రాజ గోపురం వన దుర్గా మాత ముందు ప్రమాణం చేశారు. ఇలా ఇరు వర్గాలు ఏడుపాయల అమ్మవారి ముందు పోటా పోటీ ప్రమాణాలు చేయడంతో మెదక్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీలో అంతర్గతంగా ఉన్న విభేదాలు రచ్చకెక్కాయి.

# ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హోంగార్డులను గుర్తించాలి'

**మొదటిపేజీ తరువాయి**

హామీ ఇచ్చారని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. హోంగార్డు కుటుంబసభ్యులు జీతాలు లేక రోడ్డున పడుతున్నారని కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతికూల పరిస్థితుల్లో వారు పనిచేస్తున్నారని.. పోలీసు వ్యవస్థలో సైతం వారికి అవమానం జరుగుతోందని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత హోంగార్డులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారి హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేద్దామని.. పార్టీ తరఫున రవీందర్‌కు అండగా ఉంటామని కిషన్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లో హోంగార్డు రవీందర్ ఆత్మహత్యాయత్నంపై.. మిగతా హోం గార్డులు స్పందిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో అతనికి మద్దతు తెలుపుతున్నారు. నిజామాబాద్‌కు చెందిన నాగమణి అనే హోంగార్డు సైతం సోషల్ మీడియాలో.. రవీందర్‌కు మద్దతుగా ఓ వీడియోను పోస్ట్ చేశారు. రవీందర్ పడుతున్న బాధనే.. రాష్ట్రంలోని మిగతా హోంగార్డులు ఎదుర్కొంటున్నారని నాగమణి పేర్కొన్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన ఆమె బాన్సువాడలో విధులు నిర్వహిస్తున్నారు.

# మనోధైర్యాన్ని నింపేందుకే జోడో యాత్ర

**మొదటిపేజీ తరువాయి**

అనే విధానంతో బీజేపీ ముందుకు సాగుతోందని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ నుంచి తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కారు ఢిల్లీకి వెళ్లి క్రమంగా కమలంగా మారుతోందని బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే అభిప్రాయంతో మాట్లాడారు. ఇండియా కూటమి పేరు పలకడం ఇష్టంలేకనే దేశం పేరును భారత్‌గా మారుస్తామంటున్నారని అన్నారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చాక దేశంలో ఎంతోమందికి రక్షణ లేకుండా పోయిందన్నారు. పెరిగిన ధరలను, మణిపూర్ అంశాలపై మోదీ పార్లమెంటులో చర్చించకుండా పారిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీని తిట్టేందుకే ఆయన సమయం కేటాయిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఏం చేసిందని మోదీ, బీజేపీ నేతలు అడుగుతున్నారని, కానీ గుజరాత్‌లో ఆయన తిరుగుతున్న విమానాశ్రయాన్ని నిర్మించింది కాంగ్రెస్ అని గుర్తుంచుకోవాలన్నారు.

# అధికార పార్టీ అక్రమాలను ఎండగట్టండి

**మొదటిపేజీ తరువాయి**

పాలకుర్తి ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు ఎవరూ భయపడొద్దని ధైర్యంగా ఉండి పోరాడాలని క్యాడర్‌లో ధైర్యం నింపారు. ముఖ్యంగా సోషల్‌మీడియా టీమ్‌కు ఎలాంటి ఇబ్బంది ఉన్నా.. తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధికార పార్టీ మోసాలను గ్రామ, మండల స్థాయి సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల వంశీ కృష్ణ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో బీజేపీ అరాచకాలను క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లి ప్రజలకు వివరించడం ద్వారా అక్కడ కాంగ్రెస్ గెలుపుకు సోషల్ మీడియా కీలకంగా వ్యవహరించిందని తెలిపారు. తెలంగాణలో అదే విధంగా కృషి చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి అసెంబ్లీ కో ఆర్డినేటర్లు నక్క యాక స్వామి, కొండ శ్రీను, మండల మరియు గ్రామ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# మతతత్వ, దోపిడీ పార్టీలను ఓడించాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- జమిలి ఎన్నికలతో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి ఖతం
- ఓటు బ్యాంకు రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలి
- ఇండియా పేరు తొలగించడం సరికాదు
- అధికారం అండతో బీఆర్ఎస్‌నేతల భూ కబ్జాలు




**విశాల భారతి, స్టేట్‌బ్యూరో :** మత విద్వేషాలతో దేశాన్ని నాశనం చేస్తున్న బీజేపీ, అధికారం అండతో రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రామగుండం నియోజకవర్గానికి చెందిన అంబటి నరేశ్‌యాదవ పార్టీలో చేరిన సందర్భంగా పెద్దపల్లిలో గురువారం ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్ఎస్పీ హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొడుతోందన్న ఆయన రాష్ట్రంలో బీఆర్ఎస్ దోపిడీ పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా జమిలి ఎన్నికలు నిర్వహిస్తే రాష్ట్రాలు స్వయం ప్రతిపత్తి కోల్పోతాయన్నారు. అన్ని రాష్ట్రాల ఏకాభిప్రాయం సాధించకుండా కేంద్రం ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించడమంటే రాష్ట్రాల హక్కులను పూర్తిగా హరించడమేనన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలో జమిలీ ఎన్నికలు నిర్వహించడం సరికాదన్నారు. భారత రాజ్యాంగంలో భారత్, ఇండియా అనే పేర్లు ఉన్నాయన్న ఆయన కేంద్ర ప్రభుత్వం ఇండియా పేరును తొలగించడం సరికాదన్నారు. ఇండియా పేరుతో విపక్ష పార్టీలన్నీ కూటమిగా ఏర్పడినందుకే తొలగిస్తున్నారా? అని ప్రశ్నించారు. రాజ్యసభలో రిజర్వేషన్లు లేకపోవడం వల్లే అగ్రకులాల నాయకులు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలను అన్ని పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని విమర్శించారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న సీఎం కేసీఆర్ ను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని కోరారు. మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రోద్బలంతోనే సూర్యాపేటలో బీసీ నేత వట్టే జానయ్య పై అక్రమ కేసులు పెట్టారన్నారు. రాష్ట్రంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ నేతలు భూ కబ్జాలు, ఇసుక అక్రమ రవాణకు పాల్పడుతున్నారని విమర్శించారు. రెడ్డి, వెలమలు, భూ దందాలు చేస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారమైతది... బహుజన వర్గాలకు చెందినవారు చేస్తే భూ కబ్జాలవుతాయా అని ప్రశ్నించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పద్మశాలీలను మోకాళ్లపై నడిపిస్తానని అహంకారపూరితంగా చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే అధికారాన్ని అడ్డం పెట్టుకొని నియోజకవర్గంలో వేలాది ఎకరాల అసైండ్ భూములను ఆక్రమించారన్నారు. రాష్ట్రంలో వేలకోట్ల కాంట్రాక్టులన్నీ ఆధిపత్య వర్గాలకే దక్కుతున్నాయన్నారు. కాంట్రాక్టు లెక్చరర్లను పర్మినెంట్ చేసినట్లే సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు, ఏఎన్ఎంలు, విఏవోలను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్, అసెంబ్లీ ఇంచార్జీ దాసరి ఉష, జోనల్ కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా ఇంఛార్జి మొలుమురి చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, మంథని అసెంబ్లీ ఇంఛార్జి జనగామ రవికుమార్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సతురి అనీల్, ట్రెజరర్ ఎండీ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఈ శతాబ్దపు అతి పెద్ద విజయం..పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు'

- ప్రపంచంలోనే అతిపెద్ద భారీ ఎత్తిపోతల పథకం
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్,విశాలభారతి:** ఈ శతాబ్దపు అతి పెద్ద మానవ విజయం.. పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద భారీ ఎత్తిపోతల పథకం అని తెలిపారు. కృష్ణమ్మ నీళ్లను కలశాల్లో గ్రామ, గ్రామానికి తీసుకువచ్చి ప్రతి దేవాలయం, ప్రార్థనాలయాల్లో అభిషేకం చేస్తామని.. 2015 జూన్ 11న పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల శంకుస్థాపన సందర్భంగా భూత్పూర్ బహిరంగసభలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారని మంత్రి గుర్తు చేశారు.

'పరాయి పాలన ఒక శాపం.. స్వపరిపాలన ఒక వరం.. హరిహర బ్రహ్మాదులు అడ్డుపడినా, కోటి మంది చంద్రబాబులు కొంగజపాలు చేసినా పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేస్తాను. పాలమూరు రైతుల కాళ్లను కృష్ణా నీళ్లతో కడుగుతా' అని సీఎం కేసీఆర్ వాగ్ధానం చేశారని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. అనంతరం జరిగిన పరిణామాల్లో ఇంటిదొంగలు, పాలోల్లు, పక్కవాళ్లు, ఈర్ష, ద్వేషాలతో కేసులు వేశారని, కేంద్రం తొమ్మిదిన్నరేళ్లుగా కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకపోవడం ప్రాజెక్టుకు ప్రధాన అవరోధంగా మారిందని అన్నారు. ప్రాజెక్టు ముందుకు సాగకుండా అనేక రకాల అవరోధాలు కల్పించి ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. సీఎం వ్యూహానికి ప్రతి వ్యూహం చేసి రాజ్యాంగబద్ధంగా అనుమతులు సాధించారని చెప్పారు.

బ్యాంకులు రుణాలు ఇవ్వవు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వ సొంత నిధులు రూ.25 వేల కోట్లు దశల వారీగా కేటాయించుకుని అత్యంత అద్భుతంగా ప్రాజెక్టు పూర్తి చేసుకున్నామని.. ఒక్కొక్కటీ 145 మెగావాట్ల మహా బాహుబలి పంపులు ఏర్పాటు చేశారని మంత్రి నిరంజన్ రెడ్డి ఓ ప్రకటనను కూడా విడుదల చేశారు. దశాబ్దాల క్రితమే కృష్ణా నీళ్లు పాలమూరుకు దక్కి ఉంటే దేశంలోనే ఒక హరిత ప్రాంతంగా, వ్యవసాయ ప్రాంతంగా, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధిలో అగ్రభాగాన విలసిల్లేదని అన్నారు. ఈ ప్రాంత నేతల బానిస మనస్తత్వం, వెన్నెముక లేనితనం పాలమూరు ప్రజలకు శాపంగా నిలిచిందని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించి.. ఇప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మించుకుని కృష్ణా నీళ్లను మలుపుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు.



# గద్వాల ఎమ్మెల్యేగా డీకే అరుణ..

**- రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్!**

**హైదరాబాద్,విశాలభారతి:** హైకోర్టు తీర్పునకు లోబడి గద్వాల శాసనసభ్యురాలిగా డీకే అరుణను ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు సమాచారం. కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలనా శాఖ ఎన్నికల విభాగం గెజిట్ నోటిఫికేషన్ను ముద్రించినట్లు తెలిసింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో తనను శాసనసభ్యురాలిగా ప్రమాణం చేయించేందుకు ఆహ్వానించాలని డీకే అరుణ ఇప్పటికే శాసనసభాపతి, అసెంబ్లీ కార్యదర్శిని కోరిన విషయం తెలిసిందే. లిఖితపూర్వకంగా తన వినతిని వారి కార్యాలయాల్లో అందించారు. ఈ నేపథ్యంలో సభాపతితో మాట్లాడేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. ఎనిమిది లేదా తొమ్మిదో తేదీన తనతో ప్రమాణ స్వీకారం చేయించాలని డీకే అరుణ కోరారు.

# మల్లికార్జున ఖర్గేని కలిసిన పిలుట్ల రఘు

- హుజూర్ నగర్ టికెట్ కి దరఖాస్తు చేసుకున్న రఘు
- మూడు యేళ్లుగా నియోజకవర్గంలో సేవలు
- ఉదయపూర్ నిర్ణయాలపై నమ్మకం



**ఢిల్లీ,విశాలభారతి:** ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేని గురువారం ఢిల్లీలో ఓజో ఫౌండేషన్ ఛైర్మెన్ పిల్లుట్ల రఘు కలిశారు. అనంతరం గత మూడు సంవత్సరాలుగా హుజూర్ నగర్ నియోజవర్గంలో తన ఫౌండేషన్ ద్వార చేస్తున్న సేవ కార్యక్రమాలను వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతిగా,నిజాయితీగా నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్న తనకి పార్టీ ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ నిర్ణయాలపై తనకి నమ్మకం ఉన్నట్లు తెలిపారు. అయితే హుజూర్ నగర్ నియోజవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే టికెట్ కోసం కొన్ని రోజుల క్రితం గాంధీ భవన్ లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంలో ఖర్గేను రఘు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ముషీరాబాద్ నుంచి బరిలోకి దిగేది నేనే!

**- మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్**

హైదరాబాద్,విశాలభారతి: ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలోని కవాడిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. చాలామంది నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీని వీడినా.. తాను మాత్రం పార్టీతోనే ఉంటూ ప్రజాసేవ చేస్తున్నానని వెల్లడించారు. ముషీరాబాద్ నుంచి హేమాహేమీలు బరిలోకి దిగుతున్నారని.. అందుకే పార్టీ అధిష్ఠానం తనను బరిలోకి దించాలని నిర్ణయించినట్లు ఆయన వివరించారు.

# 'మంత్రి పదవి అడ్డొస్తుంది.. లేదంటే తన్నేవాడిని'

**మొదటిపేజీ తరువాయి**

చేశారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఏం అభివృద్ధి చేసిందన్నారు. అభివృద్ధిని ప్రజలే విశ్లేషించుకోవాలన్నారు. కేసీఆర్ విజన్ వల్లే 24 గంటల కరెంట్ వస్తుందన్నారు. విజన్ ఉన్న కేసీఆర్‌కు మద్దతు ఇవ్వాలని టీడీపీ నుంచి బయటకు వచ్చానన్నారు. చంద్రబాబు దుకాణం ఎత్తేసి అవతల పడ్డారన్నారు. పార్టీ లేకపోతే అందులో ఉండి ఉపయోగం ఏంటన్నారు.

# ఎన్నికల వేళ.. పిట్టల దొర వింతలు

**మొదటిపేజీ తరువాయి**

వేళ.. పిట్టల దొర వింతలు అన్నీఇన్నీ కావు. పాలమూరు ఓట్లు దక్కించుకునేందుకు అగచాట్లు పడుతున్నాడు దొర.సగం పనులే కాని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవాలట! పూర్తేగాని రిజర్వాయర్లకు పూజలట! కాలువలు తవ్వకుండనే ఊరూరా ఉత్సవాలట ! స్వరాష్ట్రంలో ప్రారంభించిన తొలి ప్రాజెక్టు...ఇది పూర్తిగా ఎన్నికల స్టంటేనని, పాలమూరు మీద ప్రేమ మాత్రం కాదన్నారు. దక్షిణ తెలంగాణలో డిపాజిట్లు దక్కవన్న సర్వేలతో కేసీఆర్ కు భయం తప్ప.. నీళ్లు ఇవ్వాలన్న సోయి లేదన్నారు' వైఎస్ షర్మిల. కాగా సెప్టెంబర్ 16వ తేదీన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఎత్తిపోతల వెట్ రన్ ప్రారంభించనున్నారు సీఎం కేసీఆర్. నార్లాపూర్ ఇన్ టేక్ వద్ద మోటర్లను ఆన్ చేసి, మహా బహుబలి పంప్ ద్వారా కృష్ణా జలాలను అంజనగిరి రిజర్వాయర్ లోకి ఎత్తిపోయనున్నారు.



# గణేశ్‌నిమజ్జనంలో పోలీసులు అలర్ట్‌గా ఉండాలి

**రాచకొండ సీపీ డీఎస్‌చౌహాన్ ఆదేశం**

**విశాల భారతి, హైదరాబాద్:**
గణేశ్ చతుర్థి సందర్భంగా రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ గురువారం సఫిల్ గూడ , కాప్రా చెరువులను సందర్శించారు. అనంతరం అధికారులతో మాట్లాడి వారికి దిశానిర్ధేశం చేశారు. నిమజ్జనం సందర్భంగా చెరువు సమీపంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. గణేశ్‌నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చోట టెంట్లు, విద్యుత్ లైట్లను, బారికేడ్లను నిర్మించాలని, మంచి నీటి సౌకర్యం, మొబైల్ టాయిలెట్లు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు.



పాలిట్రిక్స్



# గులాబీ కోటలో ధిక్కార స్వరాలు!

## దూకుడు పెంచుతున్న అసంతృప్తులు

**తాడోపేడో తేల్చుకునేందుకు రెడీ అవుతున్న ఆశావహులు**
**సిట్టింగ్ లపై వ్యతిరేకతతో వారిలో పెరుగుతున్న నమ్మకం**
**చాపకింద నీరులా చక్కబెడుతున్న కేటీఆర్ టీం**
**నిరసనలు, ప్రదర్శనలు, సోషల్ మీడియా ఫైట్లలో వారే అధికం**
**ఫస్ట్ వెనక్కు తగ్గినా.. మళ్లీ గళమెత్తుతుండడంపై అనుమానాలు**
**తన వారికి టికెట్లు ఇప్పించలేని సంకట స్థితిలో కేటీఆర్?**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

గులాబీ పార్టీలో చోటు చేసుకుంటున్నతాజా పరిణామాలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. విపక్షాల కంటే ముందే.. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను డిసైడ్ చేసేసి.. ఎన్నికల ప్రచారానికి దిగిపోవాలంటూ గులాబీ బాస్ అభ్యర్థులను నియోజకవర్గాలకు తరిమారు. అక్కడి వరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు కొత్త తలనొప్పులతో ఇప్పుడా పార్టీ కిందా మీదా పడుతోంది. దాదాపు సిట్టింగులందరికీ సీట్లను ఇచ్చేసిన కేసీఆర్.. కొన్ని స్థానాల్లో మాత్రమే అభ్యర్థుల్ని మార్చి మమ అనిపించారు. సిట్టింగుల్లో 95 శాతం వరకు సీట్లను కట్టబెట్టేశారు. దీంతో ఇప్పటికే రెండు దఫాలుగా టికెట్లు దక్కని నేతలు మాత్రం తమకు టికెట్లు రాకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు.

**ఈసారే తేల్చుకోవాలని దూకుడు**

ఇప్పుడు కాకపోతే మరో 5 ఏండ్లు నిరీక్షించాల్సిందేనన్న ఆందోళనలో పడ్డారు. అప్పుడు పరిస్థితులు ఎలా ఉంటాయో అంచనా వేయడం కష్టమేనని తలలు పట్టుకుంటున్నారు. ఈ సమీకరణాల నేపథ్యంలో ఈసారే ఎందుకు తమ కలను తీర్చుకోకూడదన్న పట్టుదల ఆశావహుల్లో పెరుగుతోంది. దీంతో టికెట్ ఆశావహుల పంచాయితీలు కారు పార్టీకి ఊపిరి తీసుకోనియడం లేదు. ఇప్పటివరకు వ్యతిరేక గళాలు, నిరసనలను పరిశీలిస్తే.. తిరుగుబావుటా ఎగరేస్తున్న వారిలో ఎక్కువగా కేటీఆర్ వర్గానికి చెందిన నేతలు కనిపిస్తున్నారు. ఇప్పుడు ఇదే గులాబీ పార్టీలో ఆసక్తికరంగా మారింది.

**అంతర్గతంగా నిసరనల జోరు**

మల్కాజిగిరి ఎపిసోడ్ లో మైనంపల్లి కావొచ్చు.. కుత్బుల్లాపూర్ విషయంలో శంభీపూర్ కావొచ్చు.. పటాన్ చెరు సహా పలు నియోజకవర్గాల్లో అసమ్మతి రాగం భారీగా వినిపించే చోట.. నిరసనల గొంతును పెంచేసి వినిపిస్తున్న వారంతా కేటీఆర్ కు అత్యంత సన్నిహితులు కావటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కంటోన్మెంట్ లాంటి స్థానంలో కేటీఆర్ కు సన్నిహితంగా ఉండే క్రిశాంక్ కు సైతం టికెట్ దక్కకపోవడంపై మంత్రి కేటీఆర్ స్వయంగా ట్వీట్ చేయడం ఇక్కడ అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా పైకి మాట్లాడలేక.. అంతర్గతంగా నిసరన గళాన్ని వినిపిస్తున్న వారిలో కేటీఆర్ అనుయాయులే అధికంగా ఉన్నారు. తొలుత కేటీఆర్ హామీలకు తలొగ్గిన నేతలు కొందరు.. ఆ తర్వాత తమ ప్రయత్నాలను ముమ్మరం చేయడం గమనార్హం.

**సారుకు ఎదురు చెప్పగలరా?**

ఇప్పటి వరకు పార్టీకి విధేయంగా ఉన్న వారే తమ ప్రయత్నాలు తాము చేయడం గులాబీ పార్టీకి ఇప్పుడు కొత్త తలనొప్పిగా తయారైంది. తన తండ్రి కమ్ సీఎం కేసీఆర్ తీసుకునే నిర్ణయాలు ఏవైనా.. మధ్యలో అడ్డు కొని చర్చ జరిపి.. తాను అనుకున్న వారికి మాత్రం టికెట్లు ఇప్పించుకునే చొరవ మంత్రి కేటీఆర్ కు లేదన్న విషయం తెలిసిందే. కేసీఆర్ ను ఎదురించే ప్రయత్నం కేటీఆర్ చేస్తారన్న దానిపై నమ్మకం లేకనే కొందరు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. బీజేపీ లేదంటే కాంగ్రెస్ అవకాశాలు ఇచ్చే ఏపార్టీతోనైనా కలిసి నడిచేందుకు కొందరు సిద్ధమవుతున్నారు. రాజకీయంగా కేసీఆర్ తీసుకునే నిర్ణయాన్ని అంగీకరించక తప్పని పరిస్థితి గులాబీ పార్టీలో ఉన్న విషయం అందరికీ తెలిసిందే. దీనికి కవిత, కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ కుమార్ ఎవరూ అతీతులు కాదన్న వాదనలు ఉన్నాయి.

**బ్యాలెన్స్ లెక్క తప్పిందా?**

మరోవైపు కొందరు నేతలు మాత్రం కేటీఆర్ తమకు సన్నిహితంగా ఉన్నారన్న విషయాన్ని చెప్పుకుంటూ తమ ప్రయత్నాల్లో దూకుడుగా ముందుకు పోతున్నారు. తమకున్న అసంతృప్తిని తమ చేతలతో చూపిస్తున్నారు. దీంతో గులాబీ కోటలో ఇప్పుడు అయోమయ పరిస్థితి నెలకొంది. పరిస్థితులు ఇలా కొనసాగితే.. ఈ ధిక్కార స్వరాలు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. మంత్రి కేటీఆర్ చొరవ తీసుకొని తన వర్గీయులకు స్పీడ్ కు బ్రేకులు వేయాల్సిన అవసరం ఉందంటున్నారు గులాబీ పార్టీ నేతలు. తండ్రి, కొడుకు లు ఏమాత్రం బ్యాలెన్స్ తప్పినా అది మొత్తం పార్టీకే నష్టం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. రాబోయే రోజుల్లో కారు పార్టీలో అసంతృప్తులకు అధిష్టానం ఎలాంటి పరిష్కారం చూపుతుందో చూడాలి.

**కేటీఆర్ ఫారెన్ టూర్ అందుకేనా?**

ప్రస్తుతం పార్టీలో తన తండ్రి మాటకు ఎదురు చెప్పలేని పరిస్థితిలో కేటీఆర్ ఉన్నారు. అదే సమయంలో.. తనను నమ్ముకున్న వారికి అనుగుణంగా టికెట్లు ఇప్పించలేని సంకట స్థితిని ఆయన ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో మంత్రి కేటీఆర్ న్యూట్రల్ గా ఉండటంపై పలువురు ప్రశ్నిస్తుండటంతో ఆయన విదేశాలకు చెక్కేసినట్లు కూడా పొలిటికల్ సర్కిల్‌లో చర్చకు వస్తోంది. ఇటీవల దుబాయ్ చేరుకున్న యువనేతను కొందరు ఆశావహులు కలుసుకున్నట్లు కూడా వార్తలు షికారు చేస్తున్నాయి.

# ఇబ్రహీంపట్నం 'హస్తం' అభ్యర్థి ఎవరు?




**మల్‌రెడ్డి రంగారెడ్డికి మళ్లీ ఛాన్స్ఇస్తరా?**
**గత ఎన్నికల అనుభవాలతో మార్చుతారా?**
**టికెట్‌రేసులో టీపీసీసీ మెంబర్‌మర్రి నిరంజన్‌రెడ్డి**
**నియోజకవర్గంలో క్లీన్‌ఇమేజ్ నేతగా 'మర్రి'కి పేరు**
**ఇప్పటికే నియోజకవర్గంలో ప్రచారం షురూ చేసిన 'మర్రి'**
**ఎల్బీనగర్‌నుంచి టికెట్ రేసులో మల్‌రెడ్డి రాంరెడ్డి**
**రంగారెడ్డి అనర్హుడంటున్న ఉదయ్‌పూర్ డిక్లరేషన్!**









త్వరలోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల యుద్ధం మొదలుకాబోతుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు.. వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. పోటీలో నిలిచి గెలిచే వారి జాబితాను కూడా రెడీ చేసుకునే పనిలో పడ్డాయి. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని కీలకమైన స్థానాల విషయంపై ఫోకస్‌చేస్తున్నాయి. ప్రత్యర్థిని ఢీకొట్టే దిశగా అడుగులు వేస్తున్నాయి. అయితే గత ఎన్నికల్లో తీసుకున్న నిర్ణయాల కారణంగా.. కాంగ్రెస్ పార్టీ చేజేతులా గెలిచే సీట్లను కోల్పోయాయి. ఈ విషయానికొస్తే రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం సీటు విషయంలో కాంగ్రెస్ ఏకంగా రెండుసార్లు బోల్తా కొట్టింది. ఫలితంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం.. ఆ సీటులో పక్కాగా 'హస్తం' జెండాను ఎగరవేయాలని ఆ పార్టీ గట్టిగా భావిస్తోంది.



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత చరిత్ర చూస్తే కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేది. ఆ తర్వాత కామ్రేడ్లకు అడ్డాగా మారింది. పొత్తులు, రాజకీయ పరిస్థితులతో ఆ తర్వాత టీడీపీ పాగా వేసింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా ఇక్కడ టీడీపీ జెండానే ఎగిరింది. టీడీపీ నుంచి గెలిచిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి.. బీఆర్ఎస్ గూటికి చేరారు. 2018 ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి బరిలో ఉండి.. మరోసారి గెలిచి ఇదే సీటు నుంచి హ్యాట్రిక్ విజయం అందుకున్నారు. నిజానికి ఈ సీటును 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకునే అవకాశం ఉన్నప్పటికీ.. చేజార్చుకుంది. అభ్యర్థి ఎంపిక విషయంపై స్పష్టమైన విధానం లేకపోవడమే పార్టీకి నష్టం కలిగించింది.

**3 సార్లు రంగారెడ్డి వల్లే ఓటమి..!**

2009 నుంచి వరుసగా 3 సార్లు పార్టీ ఓటమికి రంగారెడ్డి కారణమని పార్టీ శ్రేణులు చెప్తున్నాయి. తెలంగాణ ఏర్పాటుకు ముందు కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలోకి దిగిన ఆయన హైకమాండ్ మాట వినకుండా ఒంటెత్తు పోకడలతో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతిలో భారీ తేడాతో ఓడిపోయారు. అనంతరం రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున క్యామ మల్లేశ్ ను పార్టీ హైకమాండ్‌బరిలోకి దించింది. అయితే ఆ ఎన్నికల్లోనూ టికెట్ కోసం మల్ రెడ్డి రంగారెడ్డి గట్టిగా పోటీ పడ్డారు. కానీ అప్పటికి క్యామ మల్లేశ్ డీసీసీ ప్రెసిడెంట్‌కావడంతో ఆయనకే టికెట్ దక్కింది. దీంతో ఆయనకు మల్ రెడ్డి రంగారెడ్డి వర్గం మద్దతుగా నిలవలేదు. పైగా రంగారెడ్డి తన సోదరుడు మల్ రెడ్డి రాంరెడ్డిని స్వతంత్ర అభ్యర్థిగా నిలిపారు. కాంగ్రెస్ ఇంటిపోరును రచ్చకెక్కించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కంటే, స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన మల్‌రెడ్డి రాంరెడ్డికే ఎక్కువ ఓట్లు వచ్చాయి. దీంతో అప్పటి టీడీపీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి రాంరెడ్డిపై స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. కానీ మల్‌రెడ్డి రంగారెడ్డి, క్యామ మల్లేశ్ కు సపోర్ట్‌చేస్తే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఈజీగా గెలిచేదన్న వాదన ఉంది.

**పక్కా ప్రణాళికతో అడుగులు..**

గడిచిన రెండు ఎన్నికల్లో స్వయం తప్పిదాలతో గెలిచే సీటును వదులుకున్న కాంగ్రెస్... ఈసారి మాత్రం పక్కాగా అడుగులు వేస్తోంది. ఈ సారి కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అభ్యర్థి ఎంపికను తప్పు చేయకుండా పకడ్బందీగా ప్రణాళిక చేస్తుంది. అయితే మల్‌రెడ్డి రంగారెడ్డి మళ్లీ నాదే టికెట్ అంటూ ధీమాను వ్యక్తం చేస్తున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఉదయ్‌పూర్ డిక్లరేషన్, ప్రజల్లో ఆయనపై పలు రకాలుగా ఉన్న విమర్శల వల్ల టికెట్ రాకపోవచ్చన్న వాదన టీపీసీసీ పెద్దల నుంచి బలంగా వినిపిస్తోంది.

**ఎల్బీనగర్‌నుంచి రాంరెడ్డి..**

ఎల్బీనగర్‌లో సుధీర్ రెడ్డి పార్టీ మార్పు తర్వాత మల్ రెడ్డి రంగారెడ్డి సోదరుడు మల్ రెడ్డి రాంరెడ్డి పార్టీ వ్యవహారాలను చూస్తున్నారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ఈసారి టికెట్ తనదే అన్న ధీమాలో ఆయన ఉన్నారు. అయితే కాంగ్రెస్‌పార్టీ ఉదయ్‌పూర్‌డిక్లరేషన్, ఆయా నామ్స్‌ప్రకారం.. ఒకే కుటుంబం నుంచి ఇద్దరికి టికెట్లు ఉండవని ఇటీవల జరిగిన పీసీసీ మీటింగ్‌లో చర్చ జరిగింది. డిక్లరేషన్ ప్రకారం.. వయస్సు రీత్యా కూడా రంగారెడ్డి అనర్హుడు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్‌లో ఎవరికో ఒకరికి, అది ఎల్బీనగర్‌లో మల్‌రెడ్డి రాంరెడ్డికే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**టికెట్ రేసులో ముగ్గురు..**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డికి పార్టీ టికెట్‌కేటాయించకపోతే మరో ముగ్గురు టికెట్‌రేసులో ఉన్నారు. నియోజకవర్గంలో రంగారెడ్డికి దీటుగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న మర్రి నిరంజన్‌రెడ్డి, దండెం రాంరెడ్డి, చిలుక మధుసూదన్‌రెడ్డి టికెట్లు ఆశిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే వీరిలో చిలుక మధుసూదన్ రెడ్డి మల్‌రెడ్డితోనే ఉండడం, దండెం రాంరెడ్డి పార్టీ కార్యక్రమాల్లో పెద్దగా పాలుపంచుకోకపోవడంతో పార్టీ మర్రి నిరంజన్‌రెడ్డి కే టికెట్ ఇస్తుందన్న చర్చ సాగుతోంది. పైగా నిరంజన్‌రెడ్డికి ఉన్న క్లీన్‌ఇమేజ్ తో పాటు పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, స్టార్‌క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోదండ రెడ్డిల సపోర్ట్ ఉండడం ఆయనకు కలిసొచ్చే అంశం అని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

**మర్రి నిరంజన్‌రెడ్డికి అవకాశం?**

మర్రి నిరంజన్‌రెడ్డి రెండున్నర దశాబ్ధాలకు పైగా ప్రజా ప్రతినిధిగా ఉంటూ సర్పంచ్‌స్థాయి నుంచి ఇబ్రహీపట్నం ఎంపీపీగా, మంచాల జడ్పీటీసీగా సేవలందించారు. అలా క్రమంగా పార్టీలో కూడా అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం పీసీసీ సభ్యుడిగా ఉన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌లో పార్టీకి అన్నీ తానై పని చేస్తున్నారు. పార్టీ ఎలాంటి పిలుపు ఇచ్చినా క్యాడర్‌ను బలోపేతం చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజాపోరాటాలు నిర్వహిస్తున్నారు. అన్నీ కార్యకలాపాల్లో ముందుంటున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో వర్గపోరును కూడా ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత భట్టి విక్రమార్క చేపట్టిన హాత్ సే హాత్‌జోడో యాత్రకు అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద స్వాగతం పలికే క్రమంలో కూడా నిరంజన్‌రెడ్డి, రంగారెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఇరువురి వర్గీయుల బాహాబాహీకి కూడా దిగారు. ఆ సమయంలో భట్టి విక్రమార్క కూడా నిరంజన్ రెడ్డికే మద్దతు పలికి మల్‌రెడ్డి ఒంటెత్తు పోకడలపై అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మర్రి నిరంజన్‌రెడ్డి కే టికెట్ వస్తుందని క్యాడర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. టికెట్ల కోసం పార్టీలు మార్చే వారికి కాంగ్రెస్‌పార్టీ మళ్లీ సీటు ఇవ్వదని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

**2018లో బీఎస్పీ నుంచి..**

ఇక 2018 ఎన్నికల్లో మరో పరిణామం చోటు చేసుకుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ పొత్తు పెట్టుకోవటంతో ఇబ్రహీంపట్నం సీటును టీడీపీ తీసుకుంది. ఈ సీటుపై ఆశలు పెట్టుకున్న మల్ రెడ్డి రంగారెడ్డి.. ఆగ్రహానికి లోనయ్యారు. పార్టీ హైకమాండ్‌నిర్ణయాన్ని ధిక్కరిస్తూ బీఎస్పీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పోటీ చేయగా.. కాంగ్రెస్, టీడీపీ కూటమి అభ్యర్థిగా సామ రంగారెడ్డి రేసులో నిలిచారు. అయితే మంచిరెడ్డికి 72,581 ఓట్లు రాగా... బీఎస్పీ నుంచి బరిలో ఉన్న మల్ రెడ్డి గట్టి పోటీనిచ్చారు. 72,205 ఓట్లు సాధించగా.. కేవలం 376 ఓట్ల తేడాతో ఓడిపోయారు. కూటమి అభ్యర్థిగా ఉన్న సామ రంగారెడ్డికి 18వేల ఓట్లు వచ్చాయి. నిజానికి మల్ రెడ్డి... కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేస్తే.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిచే అవకాశం ఉండేది. అలా రంగారెడ్డి ఒంటెత్తు పోకడల వల్ల కాంగ్రెస్ పార్టీ 2009, 2014, 2018 ఎన్నికల్లో మూడు పర్యాయాలు ఓటమిని మూటకట్టుకోవాల్సి వచ్చింది.

# కులాల పేరిట ప్రశాంతతను చెడగొడితే కఠిన చర్యలు

## పటాన్ చెరు ప్రశాంత రాజకీయాలకు ప్రతీక

## ప్రజాస్వామ్యంలో కుల రాజకీయాలు చేయడం దురదృష్టకరం

## భాస్కర్ ను పరామర్శించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు-విశాలభారతి:**

స్వేచ్ఛాయుత రాజకీయాలకు ప్రతీక పటాన్ చెరు నియోజకవర్గమని, కులాల పేరిట విభజన రాజకీయాలు చేస్తూ ప్రశాంతతను చెడగొడితే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని, దాన్ని హరించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగంపేట గ్రామంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడి, పటాన్ చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుమ్మరి భాస్కర్ ను బుధవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిట్కుల్ గ్రామ సర్పంచ్ నీలం మధు అనుచరులు ఎంఎంఆర్ యువసేన పేరుతో బీసీ సామాజిక వర్గం నిరుపేద కుటుంబానికి చెందిన కుమ్మరి భాస్కర్ ను ఇంటి నుండి బయటకు పిలిచి, అసభ్య పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. తీవ్ర అవమానానికి గురైన భాస్కర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తి ఆత్మహత్యకు ప్రేరేపించేలా బహిరంగంగా దూషించి అవమానించండం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భాస్కర్ కు బిఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్, పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# భారత్ జోడో చరిత్రకమైన యాత్ర

**పిసిసి కార్యవర్గ సభ్యులు- శ్రీనివాస్ గౌడ్**

**ఆమనగల్లు, విశాల భారతి:** భారత్ జోడో చరిత్రకమైన యాత్ర అని టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ దేశ ప్రజలను ఏకం చేయడం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మేర భారత్ జోడో యాత్ర పాదయాత్ర ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఏఐసిసి, టీపీసీసీ పిలుపు మేరకు కడ్తాల్ మండల కేంద్రంలోని కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీచ్య నాయక్ ఆధ్వర్యంలో భారత్ జోడో సమ్మేళన పాదయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత సంవత్సరం, సెప్టెంబర్ 7 మాకు గొప్ప రోజు అని, రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చారిత్రాత్మకమైన భారత్ జోడో యాత్రను ప్రారంభించారన్నారు. రాహుల్ గాంధీ ప్రజలకు, నాయకులకు తన పైన ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని రాష్ట్రాలను, ప్రాంతాలను, జాతులను, కులాలను, మతాలను, వివిధ రకాల వ్యక్తులను, సంస్థల్ని ఎందరినో కలుస్తూ మనం అంతా ఒక్కటే అని తెలియజేస్తూ నడిచారన్నారు. భారత దేశ ప్రజలను ఏకం చేయాలనే ఆలోచనతో జోడో యాత్ర చేపట్టారని రాహూల్ గాంధీ నాయకత్వంలో దేశంలో, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యాట నర్సింహా, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్ అలీ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కొఆప్షన్ సభ్యులు జాంగీర్ బాబా, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# సుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యం..

**గడప, గడపకు బీజేపీ**

**ఆమనగల్లు, విశాల భారతి:** దేశంలో సుస్థిర పాలన బీజేపీతోనే సాధ్యమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి చెప్పారు. భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా కడ్తాల్ మండల పరిధిలోని మద్దెలకుంట తండా, రావిచెడు గ్రామంలో పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లోజు ఆచారి పాల్గొని తొమ్మిది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వంలో కేటాయించిన నిధులను ప్రజలకు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు పాత్లవత్ మాన్య, నాయకులు భగీరథ, రాములు, రామచందర్, వెంకటయ్య, సాయిలాల్, శ్రీశైలం, మహేష్, రాందాస్, వెంకటేష్, ప్రభు, డాక్యా, శ్రీను, భీమ్లాల్, బలరాం, వినోద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తండాల రోడ్లకు మహర్దశ

**శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్**



**సైదాపూర్, విశాల భారతి:** సెప్టెంబర్ 7న హుస్నాబాద్ నియోజకవర్గంలోని తండాలకు రోడ్ల నిర్మాణం కోసం గిరిజన అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూ. 31 కోట్ల 58 లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేసుకున్నామని అలాగే తండాలలో మౌలిక సదుపాయాల కోసం అత్యధిక నిధులు కేటాయించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గిరిజనుల కోసం అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే అడగగానే నిధులు ఇచ్చినందుకు గిరిజన సంక్షేమ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కి ఇందుకు సహకరించిన సీఎం కేసీఆర్ కి, కేటీఆర్ కి, ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధన్యవాదములు తెలియజేశారు.



# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**మినీ ట్యాంక్ బండ్ పనులు పరిశీలన**

**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆర్మూర్ ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ బిఆర్ఎస్ నిజామాబాద్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి పర్యవేక్షించారు. ఆర్మూర్ పట్టణంలోని మల్లారెడ్డి చెరువును మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దామని అన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా తల్వేద గ్రామంలో శ్రీ కృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని అన్నదాన వితరణ చేశారు. నందిపేట్ పట్టణం సుందరీకరణలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులను పరిశీలించిన అనంతరం ఆంధ్ర నగర్ గ్రామం ఇంద్రనగర్ కాలనీవాసులు బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త రానున్న ఎన్నికలలో కష్టపడి తమ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. పలు కార్యక్రమాలలో ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు పూజా నరేందర్, సీనియర్ నాయకులు ఖందేశ్ శ్రీనివాస్, నందిపేట్ జెడ్పిటిసి ఎర్రం యమునా ముత్యం, నందిపేట్ బారాస పార్టీ అధ్యక్షులు మచ్చార్ల సాగర్, మన్సూర్ భూమేష్, బుద్ధ శివ, బుద్ధ సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత మిత్ర 'చే'నేతన్న కి చేయూత

- నేతన్నకి చేనేత మిత్ర సాయం
- చేనేత మిత్ర తో నేరుగా నగదు బదిలీ
- రాష్ట్రవ్యాప్తంగా 32 వేల కుటుంబాలకు లబ్ధి
- చేనేత మిత్ర పథకం చారిత్రక నిర్ణయం
- హర్షం వ్యక్తం చేస్తున్న నేత కార్మికులు
- చేనేత కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్

**చిట్యాల,విశాలభారతి:**

చేనేతకు చేయూతనిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం కార్మికుల కోసం మరో చరిత్రాత్మక నిర్ణయం అమల్లోకి తెచ్చింది. సబ్సిడీలు, రాయితీలు కాకుండా ఇకపై 'చేనేత మిత్ర' పథకం కింద నేరుగా నగదును అందించనున్నది. జియోట్యాగింగ్ అయిన ప్రతి మగ్గం కార్మికుడి బ్యాంకుఖాతాలో ప్రతినెలా రూ.3వేల చొప్పున నగదును జమచేయనున్నది. శుక్రవారం తొలి సాయం జమ కావడంతో నేతన్నల ఆనందానికి అవధుల్లేవు చేనేత కార్మికులకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిలబెట్టుకున్నారు. చేనేతమిత్ర పథకం కింద అర్హులైన చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాల్లో రూ.3 వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జమ చేసింది. చేనేతమిత్ర పథకం ద్వారా ఇప్పటివరకు నూలు, రంగులు, రసాయనాలకు 50 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందజేస్తున్నది. అయితే వివిధ కారణాలతో ఈ సబ్సిడీలు కార్మికులకు సకాలంలో అందడం లేదు. ఈ నేపథ్యంలో ఇకపై జియో ట్యాగింగ్ ద్వారా ట్యాగ్ అయిన ప్రతి మగ్గం కార్మికునికి నెలకు రూ.3 వేల చొప్పున జమ చేస్తామని, ఇందులో యజమానికి రూ.2 వేలు, అతనికి సహాయకుడిగా ఉండే వారికి వేయి చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్టు మంత్రి కేటీఆర్ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆగస్టు 7న ప్రకటించారు. ఈ నేపథ్యంలో తొలిసారిగా సెప్టెంబర్ 1న కార్మికుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఆ వెంటనే చేనేత కార్మికుల సెల్‌ఫోన్లకు మెసేజ్‌లు వచ్చాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా జియో ట్యాగింగ్ చేసిన 32 వేలకుపైగా చేనేత కార్మికులకు లబ్ధి చేకూరింది. ఆయా కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ పథకం అమలుకు ఏడాదికి దాదాపు రూ.100 కోట్లకుపైగా నిధులు అవసరమని అంచనా అయినా కూడా వెనుకాడకుండా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. నేతన్నల కి ఇచ్చిన మాటని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిలబెట్టుకున్నారని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

**చేనేతమిత్ర పథకం చారిత్రక నిర్ణయం**



చేనేత కార్మికులకు నేరుగా వారి అకౌంట్‌లో ప్రతి నెలా రూ.3,000 చొప్పున తెలంగాణ ప్రభుత్వం ప్రత్యక్ష సహాయాన్ని అందించడం చారిత్రక నిర్ణయం. దేశంలో ఎకడా లేనివిధంగా చేనేత కార్మికుల కోసం రూ.5 లక్షల బీమా సౌకర్యం, రూ.25 వేల హెల్త్‌ఇన్సూరెన్స్‌ను నూతనంగా ప్రభుత్వం ప్రవేశపెట్టడం కార్మికులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మంత్రి కేటీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

**– చిరుమర్తి లింగయ్య ఎమ్మెల్యే నకిరేకల్.**

**స్వరాష్ట్రంలో చేనేత కార్మికులకు మంచి**



రోజులొచ్చాయి. చేనేతమిత్ర పథకం కింద సాయం అందించడం గొప్ప విషయం. తొలిసారిగా కార్మికుల ఖాతాల్లో నగదు జమ చేయు పథకం దేశంలో మరెక్కడా లేదు. చేనేత కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ చేనేతలకి అండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పూర్వవైభవం సంతరించుకున్నది. ఈ పథకాన్ని అమలుచేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు చేనేత కార్మికుల పక్షాన ధన్యవాదాలు.

**- ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్.**

**మా జీవితాల్లో వెలుగులు**



ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే చేనేత పనులు మంచిగా నడుస్తున్నాయి. మా బతుకులకు భరోసాగా చాలా మంచి పథకాలు తీసుకొచ్చిండ్రు. పింఛన్ ఇస్తున్నరు. చనిపోతే చేనేత బీమా కింద రూ.ఐదు లక్షలు ఇస్తున్నరు. ఇంతకుముందు ఎవరూ ఇయ్యని విధంగా ఇప్పుడు రూ.3 వేలు ఇస్తున్నరు. గతంలో ఇలా పట్టించుకున్న వారే లేరు. ఇప్పుడు అడుగక ముందే అన్నీ ఇస్తున్నరు. చేనేతలకు అండగా ఉంటున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

**– పున్న లక్ష్మీ దాస్, చేనేత కార్మికుడు, వెల్లంకి గ్రామం, రామన్నపేట మండలం.**

**ముఖ్యమంత్రి కేసీఆర్ కి రుణపడి ఉంటాం**



నేను 30 ఏండ్ల నుంచి నేత వృత్తినే నమ్ముకున్న. నా లాంటోళ్ల కోసం 'చేనేతమిత్ర' పథకం కింద సర్కారు సాయం నాకు ఈరోజే బ్యాంకు ఖాతాల జమైనయ్. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు చేనేత కార్మికులంతా రుణపడి ఉంటరు. గతంలో మమ్మల్ని ఏ సర్కారు కూడా ఇట్లా ఆదుకోలేదు. కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. కేసీఆర్ సార్ ముఖ్యమంత్రి అయినంకనే చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నరు. **– తాటి బాలకృష్ణ, చేనేత కార్మికుడు, ఏపూరు గ్రామం, చిట్యాల మండలం...**



# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

**తుంగతుర్తి, విశాలభారతి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు మండల పరిధిలోని వెంపటి గ్రామంలో గురువారం భూమిపూజ చేశారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ స్థానిక నాయకులు, అంబేద్కర్ యువజన కమిటీ కమిటీ సభ్యులతో కలిసి కొబ్బరికాయ కొట్టి నూతన విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానాలే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల అభ్యున్నతికి బంగారు బాటలు వేసిందని అన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రచ్చ నవీన్, మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన హరీష్, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు చిటపాక చరణ్, ఎస్ఎంసి చైర్మన్ పుల్లూరు అంబేద్కర్, తప్పెట్ల ఎల్లయ్య, సుధాకర్, పరశురాములు, మూరగుండ్ల వీరయ్య, ఇరుగు మురళి తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

**శాలిగౌరారం, విశాలభారతి :** రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధి పొందడానికే సీఎం కేసీఆర్‌బీసీ బంధు పథకాన్ని ప్రవేశ పెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపారాని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా శాలిగౌరారం మండలం లోని 46 మందికి మంజూరైన బీసీ బంధు చెక్కులను ఎమ్మెల్యే కిషోర్ కుమార్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా సీఎం కెసిఆర్ వెనుకబడిన కులాల వారికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా ఉంటునాడన్నారు.ప్రజలకు ఏమి కావాలో సీఎం కెసిఆర్ ముందే గ్రహించి వారికి తగిన విధంగా పథకాలు అమలు చేస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకన్న గౌడ్, చాడ హతీష్ రెడ్డి,నాయకులు గంట శంకర్, గుండా శ్రీనివాస్, మామిడి సర్వయ్య, కట్టా వెంకటరెడ్డి, చామల మహేందర్ రెడ్డి, శేఖర్ బాబు,కోన్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి,చిర్రబోయిన శ్రీనివాస్,పనికర కమలాకర్, ఆ లకుంట్ల ఎంపీడీవో లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం



**ఆర్మూర్, విశాల భారతి:** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో గురువారం సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సాయి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని.. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత కుండలు, పనికిరాని వస్తువులను ఉంచుకోరాదని.. దానిలో వర్షపు నీరు పడి దోమల లార్వా అభివృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలుతాయని అన్నారు. దోమ పుట్టుక గురించి, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి దోమల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్మూర్ జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రమేష్ పరిశీలించి ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, ఆనంద్, ఆశా కార్యకర్తలు శిరీష, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**వాజేడు, విశాల భారతి :** ములుగు జిల్లా వాజేడు మండలం లోని వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాజేడు మండల కేంద్రంలో, పేరూరు గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని ఘనంగా నిర్వహించారు కృష్ణుడి వేషధారణలో పిల్లలను తయారు చేసి కృష్ణుడి ఫొటోకు పూలమాలలు వేసి కొబ్బరికాయలు, పాయసాలు పాలు నైవేద్యంగా సమర్పించారు. తరువాత ఉట్టి కొట్టే కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలు యువతి యువకులు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు యాదంల శ్రీకాంత్, నల్లగాసి రమేశ్, ఓదేలు శశి కుమార్ నరసింహా రావు శోభనం బాబు రామ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు

**నిజామాబాద్, విశాల భారతి :** శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లాలో ఘనంగా మెడికల్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ ప్రాంతంలో గల శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ టులో ప్రిన్సిపల్ ఎలీషా ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రైమరీ సెక్షన్ పిల్లలు, శ్రీకృష్ణుడు గోపికల వేషధారణతో అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టి కొట్టుడు కార్యక్రమం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ.. జన్మాష్టమి వేడుకలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.





## మంత్రిని కలిసిన గోలీ

**ఆమనగల్లు, విశాల భారతి :** రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గోలి శ్రీనివాస్ రెడ్డి గురువారము విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గోలీని మంత్రి సబితా ఇంద్రారెడ్డి శాలువాతో సన్మానించారు.





# కాంగ్రెస్ జెండా ఎగరడమే లక్ష్యం

- **జోష్ పెంచిన జోడో సక్సెస్ యాత్ర**
- **వెయ్యి మందితో భారీ ర్యాలీ**

**ఆమనగల్లు విశాల భారతి :** కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు అంతా ఒకతాటి పైకి రావాలని కాంగ్రెస్ రాష్ట్రనాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఆమనగల్లు మండల కేంద్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండల అధ్యక్షులు మండ్లి రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. అనంతరం రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం కావడంతో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సంపూర్ణ మెజారిటీతో గెలిచిందని, అదే విధంగా తెలంగాణలో అత్యధిక మెజార్టీ స్థానాలు గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కు ఓటు వేసి తెలంగాణ రాష్టాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గడపకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్లను వివరించాలన్నారు. కల్వకుర్తి కాంగ్రెస్ జెండా ఎగురెలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల జైపాల్ రెడ్డి, శ్రీరాములు, ఖాదర్, కరీం, ఇమ్రాన్, దళపతి, నరేందర్, దావ ధనుంజయ, యూసుఫ్ బాబా, హరిలాల్, కిషన్, రాజు, మైసయ్య, మల్లేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు



## దేశ భక్తి చాటుతున్న నా దేశం-నా మట్టి

**ఇంటింటి నుండి మట్టి సేకరణ**

**బెల్లంపల్లి, విశాల భారతి:** 3ఆజాదిక అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నా దేశం నా మట్టి కార్యక్రమం అందరిలో దేశ భక్తిని కలిగిస్తున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. మేరీ మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జె పి నడ్డా పిలుపు మేరకు కాసిపెట్ మండలంలోని దేవపుర్ గ్రామంలో మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఏమాజి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి జాతీయ జెండాలు చేత బట్టి, కలుషం చేబూని ఇంటింటికి వెళ్లి మట్టిని సేకరించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గురించి, దేశ భక్తి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, జిల్లా నాయకులు దూది ప్రకాష్, పెద్దపల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి సంతోష్, రాంచందర్, నర్సింగ్, కలాలీ కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తెలంగాణ ప్రజలందరూ కేసీఆర్ సంక్షేమ పథకాల లబ్దిదారులే

**మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని మోర్తాడ్, ఏర్గట్ల మండలాల్లో అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వ ఇంటి స్థలాల పట్టాలు అందజేశారు. మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లో 85 మందికి, పాలెం గ్రామంలో 95 మందికి, ఏర్గట్ల మండలం తడ్పాకల్ గ్రామంలో 31 మందికి, తాళ్లరాంపూర్ 22 మందికి మొత్తం 233 మందికి ఇళ్ళ స్థలాలకు సంబందించిన పట్టాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలందరూ కేసిఆర్ సంక్షేమ పథకాల లబ్దిదారులే అని అన్నారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే కళ్యాణ లక్ష్మి 10వేల మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున, ఆసరా పెన్షన్లు 62వేల మందికి 2వేలు, 4వేల చొప్పున, సీఎం రిలీఫ్ ఫండ్ 10వేల మందికి కేవలం ఈ మూడింటిలోనే దాదాపు 82 వేల మందికి లబ్ది జరిగిందన్నారు. కేసిఆర్ అందర్నీ సమానంగా చూస్తున్నారు. అందరూ తెలంగాణ బిడ్డలే కదా.. ఇతర పార్టీలో ఉన్న కూడా వారికి మంచి చేసి మనసు గెలుచుకుందామని కేసిఆర్ మాకు చెప్తారని అన్నారు. పట్టాలు అందుకున్న అందరికీ గృహ లక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించే ఏర్పాట్లు చేస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీవో వినోద్, మోర్తాడ్ ఎంపిపి శివలింగు శ్రీనివాస్, మోర్తాడ్ జడ్పీటిసి బద్దం రవి, ఏర్గట్ల ఎంపిపి ఉపేందర్ రెడ్డి, ఏర్గట్ల జడ్పీటిసి రాజేశ్వర్, మోర్తాడ్ తహసిల్దార్ సత్యనారాయణ, ఏర్గట్ల తహసిల్దార్ ఆయా గ్రామాల సర్పంచ్ లు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెడ ఏలీయా, పూర్ణా నందం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## పసుపు బోర్డుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!

**MP అర్వింద్‌కు వర్తమానం?**

**నిజామాబాద్, విశాల భారతి:** దశాబ్దాల పసుపు రైతుల కల త్వరలోనే నెరవేరనుంది. తెలంగాణలో అత్యధికంగా పసుపు పండించే నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు వచ్చే నెలలో మోడీ పర్యటన సందర్భంగా బోర్డును ప్రారంభించడానికి సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖ ఎంపీ ధర్మపురి అర్వింద్ కు సూత్రప్రాయంగా సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. గత కొన్ని సంవత్సరాలుగా నిజామాబాద్ రాజకీయాలను పసుపు బోర్డు ఏర్పాటు అంశం షేక్ చేస్తున్న విషయం తెలిసిందే.

**కవిత ఓడింది అందుకే..**

2019 ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా ఉన్న కవితను ఓటమి పాలు చేసింది కూడా పసుబోర్డు అంశమే. 2014 పార్లమెంట్ ఎన్నికలలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన కవిత దాన్ని నెరవేర్చకపోవడంతో వందలమంది రైతులు 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులుగా బరిలో నిలిచి ఆమె ఓటమికి కారణమయ్యారు. అదే ఎన్నికల్లో అర్వింద్ తాను ఎంపీగా గెలిచిన ఐదు రోజుల్లో పసుపు బోర్డును తెప్పిస్తానని బాండ్ పేపర్ పై రాసిచ్చినప్పటికీ బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలోని అన్ని రకాల బోర్డులను రద్దు చేసిన విషయం తెలిసిందే.

అయితే ఎంపీగా అర్వింద్‌ను గెలిపించిన రైతులకు పసుపు బోర్డు హామీ విషయంలో కేంద్రం స్పైసెస్ బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేసింది. పసుపు బోర్డు ఏర్పాటు చేయని అంశంపై ఏడాది కాలంగా ఎంపీ అర్వింద్ ను అధికార బీఆర్ఎస్ పార్టీ టార్గెట్ చేస్తూ పార్లమెంట్ సెగ్మెంట్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం కలకలం రేపింది. దానికి కౌంటర్ గా బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎండగడుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

**అమిత్ షా దృష్టికి..**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని పసుపు బోర్డు అంశంతో అధికార పక్షం ఇరుకున పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్టు గుర్తించిన ఎంపీ అర్వింద్ ఈ విషయాన్ని ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఉత్తర తెలంగాణలో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో ప్రభావం చూపే పసుపు రైతులను తమ వైపు తిప్పుకునేందుకు బీజేపీ నాయకత్వం పసుపు బోర్డు ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిజామాబాద్‌లో ఏర్పాటు చేయబోయే పసుపు బోర్డును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చే నెలలో ప్రారంభిస్తారని బీజేపీ నాయకులు చెప్తున్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన గుద్దేటి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మృతుడి భౌతికయానికి మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, తలకొండపల్లి మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్, మున్సిపాలిటీ కన్వీనర్ నేనావత్ పత్య నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుమారుడు గుద్దేటి మహేష్ ను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో నాయకులు ఎంగలి రఘు, వద్దే వెంకటేష్, రమేష్ నాయక్, గణేష్, శ్రీనునాయక్, పంతునాయక్, నూకం శేఖర్, దస్తగిరి, శ్రీశైలం, ముక్కెరి కృష్ణయ్య ఎంగలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం**

ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన గుద్దేటి సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మృతుడి భౌతికయానికి పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15500 అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు పద్మశాలి సంఘం నాయకులు , ఎంగలి బాలకృష్ణ, దుర్గయ్య, యాదగిరి, ఎంగలి రమేష్, శ్రీను, చంద్రమౌళి, రవి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు

- **చింరాజుపల్లి శివారులో నందిపేట్ మండల కేంద్రంలో నిర్మాణం**
- **అటువైపు చూడని అధికారులు**

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండల కేంద్రంలో చిమ్రాజ్ పల్లి శివారులో అనుమతులు తీసుకోకుండా యదేచ్చగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయతీలో ఇంటి నెంబర్ను పొంది పది మడిగేలను నిర్మిస్తున్నారు. కాంప్లెక్స్ తరహాలో మడిగెలను నిర్మిస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. గ్రామ పంచాయతీలో ఇంటి నెంబర్ పొంది దానిద్వారా సెల్ఫ్ అసెస్మెంట్ ను చేసి రిజిస్ట్రేషన్ చేయడంలో స్థానిక నాయకులకు వెన్నతో పెట్టిన విద్య సంబంధిత అధికారులు అటువైపు చూడరని అదేవిధంగా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో అంతర్యం ఏమిటి. ఇట్టి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. నందిపేట్ కు పక్కనే ఉన్న లక్కంపల్లి, చిమ్రాజు పల్లి, బజార్ కొత్తూరు వంటి గ్రామాలు సరిహద్దులను కలిగి ఉన్నాయి. ఇందులో ఎక్కువ అసైన్డ్ భూమి ఖాతా ఖరీదు భూములు ఉన్నాయి. జిల్లా పంచాయతీ అధికారులు విచారణ జరిపి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయరని విమర్శలు ఉన్నాయి. కిరణ్ ఎంపీ ఓ అక్రమ నిర్మాణాలపై డిఎల్ పి ఓ రెండుసార్లు పర్యవేక్షించారు. జరుగుతున్న తీరుపై త్వరలోనే జిల్లా పంచాయతీ అధికారికి నివేదికను పంపిస్తారు. జిల్లా పంచాయతీ అధికారుల ఉత్తర్వుల మేరకు తగిన చర్యలు తీసుకుంటాము అని అన్నారు.




## ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**నడిగూడెం, విశాలభారతి:** నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల నడ్డి విరిసే విధంగా నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరిగిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ నిత్యవసర వస్తువులధరలను తగ్గించాలని అన్నారు. అధికారానికి రాకముందు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశంలో అవినీతి, అక్రమాలు అరికడుతూ అవినీతి రహిత పాలన అందిస్తానని వాగ్దానం చేసిన మోడీ దేశ సంపద మొత్తం ఆదాని, అంబానికి దోచిపెడుతూ ప్రజలపై అనేక భారాలు మోపుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, రైతు సంఘం మండల కార్యదర్శి బీరవెల్లి సుధాకర్ రెడ్డి, ఎస్కే మస్తాన్, శాఖ కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వల్లపు శ్రీనివాస్, కొరట్ల వీరయ్య, నోసిన పాపులు, విజయవాడ సిటీ నాయకులు కొరట్ల శ్రీనివాస్, చేపల సైదులు, సైదాచారి,ఉపేంద్ర చారి, భద్రయ్య చారి,రామయ్య, సత్తయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## గొయ్యిలో పడి ఇద్దరు పిల్లలు మృతి

**బాల్కొండ, విశాల భారతి:** గొయ్యిలో పడి ఇద్దరు పిల్లలు మృతి చెందినట్లు బాల్కొండ ఎస్సై గోపి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బాల్కొండ మండలం ఇత్వార్ పేట్ గ్రామానికి చెందిన మృతులు నిశాంత్ చరణ్(4), మెట్టు నాస్తిక్(4) అనే ఇద్దరు పిల్లలు ఆడుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు భవనం కోసం తీసిన 5ఫీట్ల గొయ్యిలో పడి మృతి చెందారు. గొయ్యిలో వర్షం నీరు నిండడంతో ప్రమాదం చోటు చేసుకుందని ఎస్సై అన్నారు. మృతుడు నిశాంత్ చరణ్ తండ్రి శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**చలించిపోయిన మంత్రి వేముల**

నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారులు చనిపోయిన ఘటన తెలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చలించిపోయారు. చిన్నారుల మరణం తనను కలిచి వేసిందనీ ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు వ్యక్తిగతంగా ఒక్కో కుటుంబానికి 50వేల రూపాయల చొప్పున లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



**ఆర్మూర్, విశాల భారతి:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గురువారం తల్వేదలోని ఆలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ బారాస నిజామాబాద్ పార్టీ అధ్యక్షులు జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కృష్ణున్ని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ చందన సాయిరెడ్డి, ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, చిమ్రాజుపల్లి పిఎసిఎస్ చైర్మన్ బొంకం చిన్న గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక

**బెల్లంపల్లి, విశాల భారతి:** బెల్లంపల్లి నియోజకవర్గం డెమోక్రసి జర్నలిస్ట్ ఫెడరేషన్ డి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ ఎన్నికలు రాష్ట్ర ఉప అధ్యక్షులు కోలా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరరిగింది. ఇందులో ప్రెసిడెంట్ సామర్ల నరేష్..గౌరవ అధ్యక్షలు, అనపర్తి కుమర్ స్వామి.. ప్రధాన కార్యదర్శి, సంభోది శ్రీను.. కోశాధికారి, దార రాజేష్.. ఉపాధ్యక్షులు, ఎమ్ డి. ఫెరోజ్, మోజెస్ కిరణ్, సలీం.. ప్రచార కార్యదర్శి, గోమాస శ్రీనివాస్.. కార్యదర్శి, కార్నకొండ రవి, పసుపులేటి వంశీ, రత్నం ప్రకాష్.. సంయుక్త కార్యదర్శి ఎమ్



డి. శంషాద్.. అధికార, ప్రతినిధి కాంపెల్లి మల్లేష్.. సలహాదారుడు, పిట్టల ఈశ్వర్, ఇప్ప వెంకటేష్, బర్ల తిరుపతిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



## రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, విశాల భారతి:** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు145 రోజులు, 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు, 4081 కిలోమీటర్లు. భారత్ జోడో యాత్ర ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తియిన సందర్భంగా రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా. పట్లోల సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రాకేష్ శెట్కార్, యువ నాయకులు సాగర్ శెట్కార్, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి వచ్చి భారత్ జోడో యాత్రలో పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్‌ను ప్రారంభించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కుమార్**

**మహబూబాబాద్, విశాల భారతి :** మహబూబాబాద్ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్ డిమాండ్‌చేశారు. గురువారం కలెక్టర్ శశాంకకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు మోడల్ స్కూల్ వసతి గృహాన్ని ప్రారంభించాకపోవడం రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత పాలన చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కుమార్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఎన్నో సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు, పాఠశాలలో, కాలేజీలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కనీస వసతులు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. మోడల్ స్కూల్ వసతి గృహం ప్రారంభించకపోవడంతో విద్యార్థులు సుమారుగా ఐదు కిలోమీటర్ల నడుచుకుంటూ విద్యను అభ్యసిస్తున్న పరిస్థితి ఉందని అన్నారు. పట్టణ కేంద్రం నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మోడల్ స్కూల్ బాలికల వసతి గృహ ఇప్పటి వరకు ప్రారంభించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మార్గమధ్యలో ఆకతాయిలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందికి గురిచేస్తున్నారని విద్యార్థినిలు తమ వద్ద వాపోతున్నారని తక్షణమే మాకు హాస్టల్ కావాలని విద్యార్థులు వేడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహం ప్రారంభించక పోతే రోడ్డు కెక్కి ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ.. తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేసి హాస్టల్ ని ప్రారంభించడం కోసం పూర్తి ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు గుగులోత్ సూర్య ప్రకాష్, బానోత్ సింహాద్రి, పట్టణ నాయకులు తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు 19 చివరి తేదీ

- నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కలెక్టర్లకు ఇదో చాలెంజ్
- బోగస్ ఓటర్ల విషయంలో ఇందూరులో విమర్శలు ఎదుర్కుంటున్న జిల్లా యంత్రాంగం..



**నిజామాబాద్, విశాల భారతి:** ఓ వైపు ఎన్నికలు సమీపిస్తున్నాయి. జిల్లా యంత్రాంగం ఎన్ని సార్లు అవగాహన కల్పించినా ఓటర్ల నుంచి అంతంత మాత్రమే స్పందన లభిస్తోంది. దీంతో బోగస్ ఓటర్లను ఏరివేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమైందనే ఆరోపణలు ఎదుర్కొంటున్నది. ఇప్పటి వరకు కొత్తగా ఓటర్ల నమోదుకు, సవరణలకు అవకాశం ఇచ్చినా పెద్దగా వీటిని ఉపయోగించుకోలేదు. పైపెచ్చు ప్రతిపక్ష పార్టీలో ప్రతీ నియోజకవర్గంలో వేలాదిగా బోగస్ ఓటర్లు వచ్చి పడ్డాయని.. వీటిని ఏరి వేయడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని పలువురు మండి పడుతున్నారు. మొన్నటికి కొత్త ఓటర్ల నమోదు, సవరణకు అవకాశం ముగిసినా.. చివరగా మరో ఛాన్స్ ఇచ్చారు. ఈనెల 19 వరకు దీన్ని పొడిగించారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ తేదీలోగా కొత్తగా అర్హులైన ఓటర్లు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, అభ్యంతరాలు, ఆక్షేపణలకు అవకాశం ఇచ్చారు. ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, సవరణలు, తొలగింపులకు సంబంధించి చేపట్టిన స్పెషల్ డ్రైవ్, స్వీప్ కార్యకలాపాలకు మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ తో కలిసి మాట్లాడుతూ. గత జులై నుంచి ఈ నెల 5 వరకు చేపట్టిన విస్తృత ప్రచార కార్యక్రమాల వల్ల ఓటరు నమోదుకు 12,366, మార్పులు, చేర్పులకు సంబంధించి 3,160 దరఖాస్తులు, తొలగింపులకు సంబంధించి 752 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. వచ్చిన ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నామని, ఈ నెల 19 నాటికి ఓటరు నమోదు సంబంధించి పెండింగులో ఉన్న 10,814 ధరఖాసులతో పాటు పెండింగులో ఉన్న 3,558 ఇతర 7,8 ఫారాలను డిస్పోజ్ చేస్తామన్నారు. రాబోయే ఎన్నికలకు అక్టోబర్ 4న ప్రకటించబోయే తుది ఓటర్ల జాబితానే ప్రామాణికమని, ఈ నెల 19 వరకు మాత్రమే ఓటరు నమోదుకు అవకాశమున్నందున ఓటరు నమోదుతో పాటు అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే తెలియపరచాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండే యువ ఓటర్లు, ప్రధానంగా యువ మహిళా ఓటర్ల నమోదుకు చొరవ తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ బూత్ స్థాయిలో ఏజెంట్ ల నియామకానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులను నియమించుకోవలసినదిగా సూచించారు.



## మాస్టర్‌మైండ్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కోదాడ, విశాల భారతి:** కోదాడ పట్టణంలోని మాస్టర్ మైండ్ స్కూల్‌లో గురువారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో చూపరులను అలరించారు. అనంతరం పాఠశాలల్లో ఉట్లు కొట్టే కార్యక్రమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు విద్యార్థులు పండుగల ప్రాధాన్యతను తెలుసుకోవాలని సూచించారు. శ్రీకృష్ణుని లీలాలు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ సుజాత శ్రీనివాసు, ప్రమోద్, పణి, విద్యార్థులు పాల్గొన్నారు.



## కొరివి కృష్ణ స్వామి విగ్రహ ఆవిష్కరణ

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ పట్టణంలోని ముదిరాజ్ భవన్ వద్ద ముదిరాజుల ఐక్యతకు చిన్నంగా కీర్తిశేషులు కోర్వి కృష్ణ స్వామి జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని హైదరాబాద్, జి.హెచ్.ఎంసి కార్పొరేటర్ విగ్రహ దాత, ఆగం పండు, ముదిరాజ్, దుద్యాల మహారాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. తదనంతరం మంగళ్ పెట్ నుండి రాజువ్ చౌక్ మీదగా సాయిబాబా ఫంక్షన్ హాల్ వరకు బారి ర్యాలీగా వెళ్లి అక్కడ బహిరంగ సభ నిర్వహించారు. ముదిరాజుల ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన కోర్వి కృష్ణ స్వామి తమకు ఆదర్శమని ముదిరాజులు ఐక్యతతో కూడి రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న ముదిరాజ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 60 శాతం గల ముదిరాజుల ఓట్లను రాజకీయ లబ్ధి కోసమే వాడుకుంటున్నారని.. పార్టీలకు అతీతంగా ముదిరాజులు ఏకమై బహుజనులతో కూడిన రాజ్యాధికారం సాధించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



## కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటా

**నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**రామన్నపేట, విశాల భారతి :** కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని కొత్త, పాత తేడా లేకుండా అందరూ పార్టీ కోసం పనిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. రామన్న పేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో సంవత్సరాల నుండి పార్టీకి సేవచేస్తే వారిని కాదని కొత్త వారికి అవకాశం ఇవ్వడం వలన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ముద్రబోయిన శ్రీశైలం వార్డు మెంబర్, మహంకాళి, శ్రీకాంత్, ఉపేందర్, రాములు, ఎల్లయ్య, నాగరాజు, శివ కుమార్, సంపంగి, మహేష్, కన్నెబోయిన శంకరయ్య, మత్సగిరి, నడిగోటి శ్రీను, సింగారపు నవీన్, చెన్నని నరేష్, బోడ పవన్, జోగు కిషన్, చిల్ల ఆంజనేయులు, వేముల లింగస్వామి, గుర్రం మహేందర్, జోగు శివ, కట్ట అజయ్, నడిగోటి కృష్ణ, మంగమ్మ, ముక్కముల రవి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్టె కృష్ణారెడ్డి టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుండు రమేష్ టిఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అల్లిక వెంకటేశ్వర్లు బర్త్‌డే

**తిరుమలాయపాలెం, విశాల భారతి :** బీ ఎస్పీ పార్టీ పాలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి అల్లిక వెంకటేశ్వర్లు బర్త్‌డే వేడుకలను గురువారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. నిరంతరం పేద ప్రజల కోసం పోరాడుతున్న లీడర్ అల్లిక వెంకటేశ్వరరావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ పార్టీ కార్యకర్తలు ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి, పేదలకు స్వీట్లు పంపిణీ చేశారు. తిరుమలాయపాలెం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీ.ఎస్.పి పాలే రు నియోజకవర్గ అధ్యక్షుదర వెన్నె బోయిన రమేష్, బి ఎస్ పి తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు హాలవత్ బిక్కు నాయక్, కొలిచలం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య యాదవ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు, నల్లగట్టు శంకర్, నల్లగట్టు నాగేష్,సురేష్,సావిడి శ్రీను,ఉపేందర్, మధు పాల్గొన్నారు.



## ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్‌కు పరామర్శ

**మహబూబాబాద్ కురవి, విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ లీడర్ కన్నెగంటి వెంకటరమణ తల్లి భాగ్యమ్మ చనిపోగా.. బీఆర్ఎస్‌యూత్‌లీడర్ గుగులోత్ రవినాయక్ గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం భాగ్యమ్మ ఫొటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్, బి.ఆర్.ఎస్ మండల సీనియర్ నాయకులు బండి యతిరాజ్, బి.సి.సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్, ఎస్.టి.సెల్ కురవి మండల అధ్యక్షులు బానోత్ రాము, తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా చేస్తే.. తొలగించామని ఎట్లంటరు?



**భద్రాచలం, విశాల భారతి:** తాను ఎమ్మార్పీఎస్‌కు రాజీనామా చేస్తే తొలగించామని ఎలా స్టేట్‌మెంట్ ఇస్తారని ఎమ్మార్పీఎస్‌మాజీ నాయకుడు అలవాల రాజా ప్రశ్నించారు. తాను గత 17 ఏండ్లుగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేశానన్నారు. ఇటీవల ఎమ్మార్పీఎస్‌మాజీ జిల్లా అధ్యక్షులు దేపంగి రమణయ్య, భద్రాచలం ఎమ్మెల్యేకి మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టి ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం నచ్చక తాను రాజీనామా చేశానన్నారు. నేను గత ఆగస్టు నెలలో ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ కి రాజీనామా ఇచ్చానని తెలిపారు. తనను సంఘం నుంచి తొలగించామని ప్రకటించి తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, దేపంగి రమణయ్య మాదిగలపై పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఏపూరి వెంకటేశ్వరరావు , దేపంగి రమణయ్య ల ఒంటెద్దు పోకడల విధానాలపై మాదిగ గ్రామాలలో ప్రచారం చేస్తామని తెలియజేశారు. దళిత బంధు కోసం చిల్లర రాజకీయాలు చేస్తూ జాతిని, జాతి త్యాగాలను, కించపరిచే విధంగా ప్రవర్తిస్తే మాదిగ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ అని పేరు చెప్పుకునే స్వార్ధపరులకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.



## దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ

**జడ్పీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్**

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** భారత దేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని జడ్పీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఉన్న బెల్లం శ్రీనివాస్ ఛాంబర్ లో రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర నేటికి ఏడాది నిండిన సందర్భంగా బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దాదాపు 3800 కిలో మీటర్ల మేరకు నడిచి పేద ప్రజల కష్టాలను తెలుసుకుంటూ ముందుకు వెళ్లారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి , మాజీ సర్పంచ్ వీరన్న, కాంగ్రెస్ నాయకులు, షేక్ గోరేమియా, సోమయ్య, సుదర్శన్, తాటికొండ కిరణ్, వెంకటేశ్వర్లు, షేక్.నజీర్, రమేష్, నాగులు మీరా ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.



## నిధుల మంజూరు పై హర్షం

**మహబూబాబాద్/ డోర్నకల్, విశాల భారతి :** డోర్నకల్ మండలంలో 13 రోడ్ల నిర్మాణానికి రూ.25.57 కోట్ల ఉపాధి నిధులు మంజూరు చేయించడాన్ని హర్షిస్తూ స్థానిక గాంధీ సెంటర్లో సీఎం కేసీఆర్ , మంత్రులు కేటీఆర్ , సత్యవతి రాథోడ్‌ఫొటోలకు బీఆర్ఎస్‌లీడర్లు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి సత్యవతి రాథోడ్ అభ్యర్థన మేరకు సీ.ఎం కే.సీ.ఆర్ రోడ్ల నిర్మాణానికి నిధులు చేయడం వర్షినియమన్నారు. నియోజకవర్గంలో టి.ఆర్.ఎస్ లోని నాయకులు కార్యకర్తలు అంతా కలిసి ఉంటేనే పార్టీ తిరుగులేని విజయం సాధిస్తుందని అన్నారు. పార్టీలోని అన్ని వర్గాల కు చెందిన అర్హులకు నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి హనుమంతరావు సురేష్‌కుమార్ పాట్నీ, మాదా శ్రీనివాస్ బద్రునాయక్ వీరన్న నాయక్, మండలోజు సుధాకర్, అర్జున్, మైను పాషా, సౌజన్, కాపరబోయిన యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌కార్యకర్తలు

**కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి 'ఎర్రబెల్లి'**

**తొర్రూర్, విశాల భారతి :** తొర్రూరు డివిజన్ పరిధిలోని సోమవారపు కుంట తండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ అధ్వర్యంలో బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లి తిరిగి బీఆర్ఎస్‌లో పార్టీలో చేరగా, రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీను భారీ మెజార్టీతో గెలిపిస్తాం అన్నారు.ఇదే సందర్భంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.... నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో మరోసారి బీఆర్ఎస్‌పార్టీ ప్రభుత్వం రావడానికి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్**

**మహబూబాబాద్/తొర్రూరు, విశాల భారతి :** ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని గద్దె దింపాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో సీపీఎం తొరురూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వతిరేక విధానాలపై, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, పేదలపై భారాలు మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చి పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని, వచ్చే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలోకి వచ్చి ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. కెసిఆర్ దళితులకు దళిత బంధు మూడెకరాల భూమి, ఇంటింటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి ఇచ్చిన హామీలన్నీ అటుకెక్కించి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన కెసిఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికి, ఇచ్చిన హామీలను అమలు చేసి, పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరినీ కలిపి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంటాయపాలెం ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, సిపిఎం నాయకులు సోమిరెడ్డి, జమ్ముల శ్రీనివాస్, గుద్దేటి సాయిమల్లు, జంజిరాల శంకర్, ఉమ్మగాని యాకయ్య, తిమ్మిడి రవి, లక్ష్మయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# 9న జాతీయ మెగా లోక్అదాలత్

**మఠంపల్లి, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో గల వివిధ గ్రామాల కక్షిదారులకు తెలియజేయునది ఏమనగా ఈ నెల 9వ తేదీన హుజూర్ నగర్ కోర్టులో జాతీయ మెగాలోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు మఠంపల్లి ఎస్సై సి హెచ్. బాలకృష్ణ గురువారం తెలిపారు . ఈ అవకాశాన్ని మఠంపల్లి మండల పరిధిలో ని గుండ్లపల్లి, పెదవీడు, చౌటపల్లి,బక్కమంతులగూడెం, మట్టపల్లి, రఘునాథపాలెం, తో పాటు వివిధ తండాల కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు.

# చెక్ పోస్టులు, అక్రమ రవాణాల పై అప్రమత్తత అవసరం : డిఎస్పీ

- సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేయాలి
- అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా
- నార్కట్పల్లిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పోలీసు అధికారుల సమావేశం



**నార్కట్ పల్లి,విశాలభారతి:** జిల్లా సరిహద్దులు, నియోజక వర్గ సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టుల్లో పోలీసులు అప్రమత్తం గాఉండాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీఎస్పీ లు అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల కు సంబంధించి అంతర్ జిల్లా నియోజకవర్గ స్థాయి పోలీస్ నోడల్ అధికారులు (డిఎస్పీ) అధ్యక్షతన అన్ని సరిహద్దు పోలీస్ స్టేషన్ ల సంబంధిత పోలీస్ అధికారులతో నార్కట్ పల్లి లోని వివేరా హోటల్లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్నికలకి సంబంధించిన నియోజకవర్గాలకు, నియోజక వర్గాల కు మధ్య సరిహద్దు చెక్ పోస్ట్ లు అక్రమ రవాణా తనిఖీలు, ఎన్నికల రోజు కు 48 గం.ల ముందు నియోజక వర్గాల లో గల బయట వ్యక్తుల సమాచారం గురించి సరిహద్దు లలో వున్న అందరూ పోలీస్ అధికారులు ఎలక్షన్స్ నోడల్ అధికారుల సహాయంతో సమన్వయం చేసుకొని తెలుసుకోవాలని సూచించారు. జిల్లా నియోజకవర్గ సరిహద్దుల చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని, అక్రమ రవాణాలపై ప్రత్యేక నిగా పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో నల్గొండ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, చౌటుప్పల్ ఎసిపి మొగులయ్య, సూర్యాపేట డిఎస్పి నాగభూషణం,సిఐ లు రాఘవరావు, టి.మహేష్, వెంకట్, శివ శంకర్, దేవేందర్, నార్కట్ పల్లి,చిట్యాల, మునుగోడు చండూరు, శాలిగౌరారం, కేతేపల్లి, సూర్యాపేట రూరల్, తిరుమలగిరి, నాగారం, తుంగతుర్తి, అర్వపల్లి, మోత్కూరు,నారాయణపురం, రామన్నపేట, అడ్డగుడూరు పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ లు పాల్గొనడం జరిగింది.



# కేసీఆర్ ద్వారానే కుల వృత్తులకు పూర్వ వైభవం

**దేవరుప్పుల, విశాల భారతి:** పోరాడి సాధించుకున్న స్వరాష్ట్ర తెలంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే కుల వృత్తులకు పూర్వ వైభవం వచ్చిందని పెద్దమడూరు ఎంపీటీసీ పానుగంటి గిరి, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేష్, పిఎసిఎస్ డైరెక్టర్ ఆకవరం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బోనగిరి, నరసింహులు అన్నారు. గురువారం పెద్దమడూరు గ్రామంలోని హనుమాన్ చెరువులో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించే చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో సంఘ సర్పంచ్ బోనగిరి మారయ్య, మునుగొండ రాములు, పెండల సాయిలు, ముత్యాల యాదయ్య, బుచ్చిబాబు, ముదిరాజ్ కులస్తులు, గౌడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ రాజకీయాలతో ప్రజలు విసిగిపోయారు

**నర్సింహులపేట జడ్పీటీసీ భూక్య సంగీత**



**మహబూబాబాద్ /దంతాలపల్లి, విశాల భారతి :** డోర్నకల్ నియోజకవర్గంలో కుటుంబ రాజకీయాలు కొనసాగుతున్నాయని ఈ కుటుంబ రాజకీయాలకు ప్రజలు స్వస్తి పలకాల్సిన రోజు ఆసన్నమైందని జడ్పీటీసీ, బీజేపీ నియోజకవర్గ నాయకురాలు భూక్య సంగీత అన్నారు. గురువారం దంతాలపల్లి తన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ, గత 40 ఏండ్ల నుంచి డోర్నకల్ నియోజకవర్గంలో ఒకే కుటుంబం అధికారాన్ని సంపాదిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల్ని కట్టు బానిసలుగా చేశారని ఆమె తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగకుండా చేసి విద్య వైద్యం ఉపాధి సామాన్యులకు అందని ద్రాక్ష లాగా మార్చి రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆమె ఎద్దేవాచేశారు. ఎన్నికలు దగ్గర పడగానే డోర్నకల్ నేనే అభివృద్ధి చేశాను అంటూ ప్రగల్భాలు పలుకుతూ ఎస్సీ ఎస్టీ బీసీల ఓట్లను దండుకోవడం కోసం పని చేస్తూ ఎన్నికలైనా అనంతరం అధికారాన్ని చేపట్టి అగ్రవర్ణాల చేతిలో అధికారం పెట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల్ని అధికారానికి ఆమడ దూరంలో ఉంచడం ఆనవాయితీగా మారిందని ఆమె తెలిపారు. అనేక సార్లు అధికారాన్ని ప్రజలు కట్టబెట్టినప్పటికీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పిల్లలు చదువుకోవడానికి మండలానికి జూనియర్ కాలేజ్ గాని మండలానికి డిగ్రీ కాలేజ్ గాని మండలానికి 100 పడకల హాస్పిటల్ గానీ ఈ ప్రాంత చదువుకున్న యువతకు ఉద్యోగ కల్పన గాని చేయలేదని ఆమె తెలిపారు. కావున డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఇలాంటి కుటుంబ రాజకీయాలకు చరమగీతం పాడి సామాన్యురాలుగా బీజేపీ అభ్యర్థిగా డోర్నకల్ ప్రజలు ఆశీర్వదిస్తే మీకు నియోజకవర్గం అభివృద్ధిని చేసి చూపెడతానని భూక్య సంగీత అన్నారు.



# ఆపన్న హస్తం అందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూర్, విశాల భారతి :** తొర్రూర్ డివిజన్ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల శ్రావణ్ కుమార్ ఇటీవల బైక్ యాక్సిడెంట్ కు గురై నిమ్స్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే మంత్రి స్పందించి చికిత్సకు అవసరమైన 2,00,000 రెండు లక్షల ఎల్ఓసిని సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించి, వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందచేశారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి గ్రామ సర్పంచ్ లింగన్న గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



# సేవాలాల్ సేన ఆవిర్భావ సభ కరపత్రాల ఆవిష్కరణ

**దేవరుప్పుల, విశాల భారతి:** ధరావత్ తండా, ధర్మ గడ్డ తండాల్లో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సేవాలాల్ సేన 9వ ఆవిర్భావ సభ కరపత్రాలను గురువారం జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన ను 2015 సెప్టెంబర్ 9వ తేదీన హైదరాబాదులో జగద్గురు బాల్ బ్రహ్మచారి సంత్ తపస్వి రామ్ రావ్ మహారాజ్ ఏర్పాటు చేశారన్నారు. సేవాలాల్ సేన ఒక పేరు కాదు ఒక విప్లవం ఒక ఆశయం ఒక ధైర్యం ఒక గమ్యం అన్నింటికీ మించి మన జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కుల సాధన కోసం ఏర్పడ్డ ఒక విజనరీ ఒక నినాదం మీ ఆయన అన్నారు. ఈ నెల 9న జనగామలో ఎన్ ఎం ఆర్ గార్డెన్ లో సేన ఆవిర్భావ సభ గొప్పగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ సభకు ప్రముఖ గిరిజన మేధావులు హాజరవుతున్నారు.

# సుధీర్ పోరాటంతో స్పందించిన అధికారులు



**నడిగూడెం, విశాలభారతి:** మండల కేంద్రంలో స్థానిక ఎస్బిహెచ్ బ్యాంక్ ఎదురుగా మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీతో గత నెల రోజులుగా రోడ్డుపైకి నీరు చేరి ప్రజలకు వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గ్రామానికి చెందిన యువకుడు వేపూరీ సుధీర్ నిరసన వ్యక్తం చేసి సమస్యను అధికారుల దృష్టికి తీసుకపోవటంతో స్పందించిన మిషన్ భగీరథ అధికారులు స్పందించి పైపు లీకేజీ కాకుండా గురువారం మరమతులు చేశారు.సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు పోరాడిన సుధీర్ కు స్పందించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉదయనిధి స్టాలిన్పై చర్యలు తీసుకోవాలి

**జల్లెల గోవర్ధన్యాదవ్**



**నల్గొండ, విశాల భారతి:** ఇటీవల సనాతన ధర్మంపై విద్వేషపూర్వకంగా మాట్లాడిన తమిళనాడు క్రీడా శాఖ మంత్రి ఉదయనిది స్టాలిన్ సనాతన ధర్మనీ కరోనా డెంగ్యూ మలేరియాలతో పోలుస్తూ సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని చేసినటువంటి వాక్యాలపై ఈరోజు తమిళనాడు రాష్ట్ర గవర్నర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని . మంత్రి పదవి నుండి తొలగించాలని. అదేవిధంగా హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు గాను వారిపై చట్ట రిత్య చర్య తీసుకోవాలని డిమాండ్ చేసినారు రాష్ట్రీయ శ్రీరాంసేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జల్లెల గోవర్ధన్ యాదవ్ గారు లేఖ ద్వారా కోరారు.



# ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించాలి

**మోతె, విశాల భారతి:** గురువారం మోతె మండల కేంద్రంలో ఓటు హక్కు నమోదుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కె ప్రకాశ్ రావు మాట్లాడుతూ. ఓటు హక్కు నమోదు పై అవగాహన కల్పించాలని పద్దెనిమిది సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరు కొత్త గా ఓటు నమోదు చేసుకోవాలని కోరారు మండల స్థాయి ముగ్గుల పోటీలలో మూడు గ్రామాలకు చెందిన రాఘవ పురం రాంపురం తండా మోతె గ్రామాల మహిళలు పోటీలలో పాల్గొని మొదటి బహుమతి రాఘవ పురం రెండవ బహుమతి రాంపురం తండా మూడవ బహుమతి మోతె లు గెలుపొందయని చెప్పారు ఈ నెల తొమ్మిదిన జిల్లా కేంద్రంలో జరిగే పోటీలకు హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో జడ్పీటిసి పందిళ్ళ పల్లి పుల్లా రావు, వి బి కె లు మంగమ్మ, పిచ్చమ్మ అంగన్వాడీ టీచర్లు పద్మ, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేయాలి

- నల్గొండ జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు
- బార్డర్ రాష్ట్రాలపోలీస్ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం
- పరస్పర సహకారంతో పని చేద్దామని పిలుపు

**నల్లగొండ, విశాల భారతి :** పోలీస్ ఆఫీసర్లు సమన్వయంతో పని చేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు తెలిపారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల సందర్భం గా జిల్లా ఎస్పీ అపూర్వరావు గురువారం అంతర్రాష్ట్ర సరిహద్దు పోలీసు అధికారులతో వాడపల్లి ఇండియన్ సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫరెన్స్హాల్లో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో సూర్యాపేట ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి, కోదాడ డీఎస్పి ప్రకాశ్, డీఎస్పీ (ఎస్బి) సోమ్ నారాయణ సింగ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్తనపల్లి డిఎస్పీ ఆధినారాయణ, గురజాల డిఎస్పీ పల్లపురాజు, సంభంది త సర్కిల్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు మొత్తం 32 మంది అధికారులతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలక్షన్ల ముందు ఆ సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, పాత దొంగలు, నేరస్తుల సంచారం కట్టడి, ఇంటలిజెన్స్ సమాచారం పంచుకోవడం, ఎన్నికల నియమావళి అమలులో ముఖ్యమైన విషయాలు ఇరు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయంతో ఎన్నికలు సాఫీగా సాగాలి అని ఈ సమావేశం నందు చర్చించి ఎజెండా అమలుకు కావలసిన ప్రణాళికను పరిశీలించారు. ఈ సందర్భంగా యస్.పి అపూర్వరావు మాట్లాడుతూ ఎన్నికల సమయం లో అసాంఘిక చర్యలు అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాను, ప్రలోబాలను నిరోధిస్తూ ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేయడం కోసం స్వేచ్ఛను కల్పించడానికి, రక్షణ కల్పించడం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని సూచించారు. అనుకూల, ప్రతికూల పరిస్థితులను అన్నింటినీ అధిగమించడం కోసం అత్యంత అప్రమత్తంగా, ప్రణాళిక ప్రకారం పని చేయాలని సూచించారు. దీనికోసం సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఉంచడం, సరిహద్దు అధికారులు ఒకరికొకరు పరస్పరం సమచారాన్ని చేరవేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు.



# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్ అందజేత



**నడిగూడెం, విశాల భారతి:** శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఎర్లీ క్లైమ్ చెక్ ను బ్రాంచ్ మేనేజర్ నోసిన కిరణ్ అందజేశారు. గురువారం బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మృతుడి కుమారుడికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చెక్ ను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కోదాడ మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన కొండ పుల్లమ్మ 43 ఆరు నెలల కింద శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో రూ. 21,810 పాలసీ తీసుకోవడం జరిగిందని సదర వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగిందని మృతురాలకి ఇన్సూరెన్స్ ద్వారా క్లైమ్ అయినా 4,03750 రూపాయలను చెక్కు రూపంలో నామిని కొండ సూర్యానికి అందించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ 50 సంవత్సరాలు నమ్మకంతో ముందుకు సాగుతుందని వీటిలో అనేక రకాల పాలసీలు ఉన్నాయని ముఖ్యంగా పిక్స్ డిపాజిట్ FD హెల్త్ ఇన్సూరెన్స్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎన్నో అవకాశాలు ఉన్నాయని ప్రజలు పాలసీ తీసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ కట్ల దుర్గారావు, శీను, నాగరాజు,సిఓ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే రోజుల్లో భవిష్యత్వైఎస్సార్టీపీదే

**గట్టు రామచంద్రరావు**

**కోదాడ, విశాల భారతి :** రాబోయే ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గట్టు రామచంద్ర రావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిపాల వేణు యాదవ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా గట్టు రామచందర్ రావు మాట్లాడుతూ వైయస్సార్ ఆశయ సాధన కోసం పార్టీ స్థాపించిన షర్మిలమ్మ తెలంగాణ ప్రజానీకానికి మళ్లీ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరే విధంగా కృషి చేస్తున్నారన్నారు. షర్మిలమ్మ చేస్తున్న కృషికి కార్యకర్తలు పూర్తి తోడ్పాటును అందించాలన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిపాల వేణు యాదవ్ మాట్లాడుతూ అధికార పార్టీ వైఫల్యాలను వైయస్సార్ కార్యకర్తలు ప్రజలోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల హామీలను విస్మరించి రాష్ట్రాన్ని పాలిస్తున్న బిఆర్ఎస్ పార్టీని గద్దిదించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నబోయిన రామారావు, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు కాసర్ల శ్యాంసుందర్, కోదాడ పట్టణ అధ్యక్షుడు నెమలి సుధాకర్, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు మాదాసు ఉపేందర్, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు ఎస్కే రహీం, చిలుకూరు మండల పార్టీ అధ్యక్షుడు అనబత్తుల వేణు, మునగాల మండల పార్టీ అధ్యక్షుడు కేతిరెడ్డి మోహన్ రెడ్డి, రాములమ్మ, రాజ్యం, లింగయ్య, వెంకటరెడ్డి, నవీన్ తదితర పాల్గొన్నారు.




# పేదల పక్షపాతి సీఎం కేసీఆర్

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**నడిగూడెం, విశాలభారతి :**నిరు పేదల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కేశవపురం, కరివిరాల గ్రామాలకు చెందిన 46 లబ్ధిదారులకు కరివిరాల రైతు వేదిక నందు ప్రభుత్వ స్థలాల్లో పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణి చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు ప్రతి నిరు పేదకు అందించామని ఆయన అన్నారు. గూడు లేని వారు ఎన్నోఏండ్ల నుండి అభద్రతా భావంతో ఉంటున్నా ప్రజల కల ఈ రోజు నెరవేరిందన్నారు. మీ కల ను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదే అన్నారు. ఇక్కడ నివసిస్తున్న పేదలకు ఇండ్ల పట్టాలు మంజూరు చేసే అవకాశం తనకు కలగడం సంతోషంగా ఉందన్నారు. పేదవాళ్లు ఎన్నో ఏళ్లుగా ఏ హక్కు లేకుండా జీవించడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి ఇళ్ళ పట్టాలను శ్రీకారం చూట్టారని తెలిపారు. ప్రజలందరి ఆశీర్వాదం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, ఎంపీపీ యాతకుల జ్యోతి మధుబాబు, పిఎసిఎస్ చైర్మన్లు గోసుల రాజేష్, పుట్టా రమేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదవాళ్ల గోడు విన్న జోడో యాత్ర

**ఇల్లందు కాంగ్రెస్‌నేత**
**పోశం వెంకటేశ్వర్లు**

**మహబూబాబాద్/ బయ్యారం, విశాల భారతి :** బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్ఫూర్తి యాత్రను బయ్యారం పట్టణంలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బయ్యారం పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రాహుల్ రాకతో రాష్ట్రంలో జోష్ లో కాంగ్రెస్ శ్రేణులు రాబోయేది పేదల సంక్షేమ ప్రభుత్వమే ఏఐసీసీ అగ్రనేత శ్రీ. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 4,085 కిలోమీటర్లు మేర సాగిన భారత్ జోడో యాత్ర గత ఏడాది సెప్టెంబర్ 7న తమిళ నాడులో ప్రారంభమై కేరళ, కర్ణాటక, తమిళ నాడు, తెలంగాణా, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్, చండీగఢ్, మీదుగా జమ్ము కాశ్మీర్ వరకు కేవలం ఐదు నెలల్లో విజయవంతంగా ముగిసిందని, ఈ యాత్రలో ప్రధాని మోడీ ప్రభుత్వం చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమంపై తీవ్ర విమర్శలు చేస్తూ, దేశంలో పేద ప్రజలు, బడుగు బలహీన ర్గాల ప్రజలు పడుతున్న గోసలు ఢిల్లీలోని ప్రభుత్వ పెద్దలకు కనువిప్పు కలిగేలా మీదో అడుగు మాదో అడుగు అంటూ శ్రీ.రాహుల్ గాంధీ గారు చేపట్టిన యాత్రకు కనీ వినీ ఎరుగని రీతిలో విశేష స్పందన లభించిందన్నారు. భారత్ జోడో యాత్ర ముగించుకుని సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా దానికి కొనసాగింపుగా ఏఐసీసీ కమిటీ పిలుపు మేరకు నేడు బయ్యారం పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ కార్యక్రమాన్ని బయ్యారం పార్టీ ఆఫీస్ నుండి గాంధీ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ నందు రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యాధర్షి గట్ల గణేష్, రామాచంద్రాపురం ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, కిసాన్ మండల అధ్యక్షులు లింగయ్య, గౌరరం గ్రామ శాఖ అధ్యక్షులు వట్టం సాంబాశివరావ్, బిక్షం, బాలాజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, బండి యాదగిరి, గండు శ్రీనివాస్, రామారావు చిలక రాములు, వెంకట్రాంపురం గ్రామ శాఖ అధ్యక్షులు వాళ్ళవుల వెంకన్న,ఇర్సులాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కేశ నిరంజన్, లాకావత్ మహేష్, నర్సింహా రావ్, తిరుమల సుధాకర్ రెడ్డి, రామగిరి వెంకటేశ్వర్లు,మధుకర్ రాజు,, బూడియా బాపు సీత్యా,నిమ్మల సోమిరెడ్డి, కంబాల వీరమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# జోడో యాత్రతో బీజేపీ గుండెల్లో రైళ్లు

- పంజాల రామాంజనేయులు
- భువనగిరిలో భారీ కాంగ్రెస్ ర్యాలీ



**భువనగిరి, విశాల భారతి :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ సోనియాగాంధీ జిందాబాద్ రాహుల్ గాంధీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ దేశ ప్రజలను ఈకం చేయాలని ఆలోచనతో రాహుల్ గాంధీ జూడో యాత్రని చేపట్టారని అన్నారు జూడో యాత్ర ద్వారా బిజెపి గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు అందుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయ గౌడ్ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్ పచ్చమట్ల శివరాజ్ గౌడ్ వాకిటి అనంతరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ సేవదల్ జిల్లా చైర్మన్ పిట్టల బాలరాజ్, మాజీ మండల అధ్యక్షుడు గోదా శ్రీనివాస్ గౌడ్ సర్పంచుల పురం అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ ,మైనార్టీ అధ్యక్షుడు మజార్ భాష బబ్లు జిల్లా ఓబీసీ అధ్యక్షుడు గోత రాహుల్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు హరిప్రసాద్ ఎన్ఎస్ఐ అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఎంఎస్సీ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్రె నరేష్, ఓబిసి మండల అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్ యూత్ అసెంబ్లీ అధ్యక్షుడు అవేజ్ చిస్తీ ,ఉడుత కార్తీక్ శివ కుమార్ గూమిడిల్లి రమేష్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి సురేష్ గ్యాస్ చిన్న నాగరాజ్ రజిత వనజ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి వేముల వీరేశం పరామర్శ

**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండలం మాధావరం కాలన్ గ్రామానికి చెందిన మాచర్ల చిన్న ఎల్లయ్య ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం మాదారం గ్రామంలో నిర్వహించిన దశదినకర్మలో చిన్న ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధ్యత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో షేక్ జహంగీర్,అశోక్, వేముల భాస్కర్ వేముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన 'వేనేపల్లి'

**కోదాడ, విశాల భారతి:** నియోజకవర్గంలో పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు. మునగాల మండలం వెంకట రామాపురం గ్రామ సర్పంచ్ దొంగరి రమా శ్రీనివాస్ కుమారుడు సందీప్ వర్మ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను మాజీ శాసన సభ్యులు వేనేపల్లి చందర్రావు, కోదాడ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ మాజీ ఇంచార్జ్ కన్మంత రెడ్డి శశిధర్ రెడ్డి, బీ ఆర్ ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, అనంతగిరి జడ్పిటిసి కొనతం ఉమా శ్రీనివాస రెడ్డి, సముద్రాల రాంబాబు, మైలారిశెట్టి సైదయ్య, తుపాకుల భాస్కర్, దొంగరి బాబు తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ జోడో యాత్ర దేశాన్ని ఏకం చేసింది

**పినపాక మాజీ ఎమ్మెల్యే**
**పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, విశార భారతి :** కేంద్రంలో ఉన్న పార్టీ రెచ్చగొట్టే రాజకీయాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్న తరుణంలో దేశ ప్రజలకు భరోసా ఇచ్చేందుకు కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 146 రోజులు,75 జిల్లాలు 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలను కలుపుతూ 4080 కిలోమీటర్లకు పైగా చేసిన రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర పూర్తయి నేటికీ ఏడాది పూర్తయిన సందర్భంగా ఎ ఐ సి సి అధ్యక్షులు ఖర్గే ఆదేశాల మేరకు టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ ప్రచార కో చైర్మన్ ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు పోదేం వీరయ్య పిలుపు మేరకు మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం మణుగూరు పట్టణంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అంబేద్కర్ సెంటర్ నుంచి సురక్ష బస్ స్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. భారత్ జోడో యాత్రని ఉద్దేశించి పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం మాట్లాడుతూ నేడు మన దేశాన్ని విభజించే ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ సమస్యలకు వ్యతిరేకంగా తమ గళాన్ని వినిపించేందుకు కాంగ్రెస్ నాయకులతో పాటు లక్షలాది మంది ప్రజలు ఉద్యమంలో చేరి యాత్రను విజయవంతం చేశారన్నారు. అన్నీ వర్గాల సమస్యలు, బాధలు విని వాటి పరిష్కారానికి భరోసా ఇచ్చింది అన్నారు. అతని అడుగు అధికారంలోకి కాంగ్రెస్ వస్తె పేదల కష్టాలు తీరుతాయి అన్న దైర్యం నింపిందన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం తెచ్చేందుకు రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర కేంద్రంలో ఉన్న మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ కి గట్టి సవాల్ ను విసిరిందని అన్నారు. పాదయాత్ర ద్వారా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఇటు రాష్ట్రంలో దేశంలో అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే ఎన్నికలో కాంగ్రెస్‌దే అధికారం

**ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కోదాడ, విశాల భారతి:** రాహుల్ గాంధీ భారత్ జూడో ప్రారంభించి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో కోదాడ పట్టణ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చారిత్రాత్మకంగా విజయం సాధించిందని అన్నారు. రాహుల్ గాంధీ దేశానికి ఆశాకిరణమని, దేశంలోని అన్ని ప్రజాస్వామిక సంస్థల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి, అన్ని వర్గాలు సామరస్యంతో ప్రశాంతంగా బ్రతకాలని కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు. దేశ ప్రజలను ఐక్యం చేయాలనే ఆలోచనతో రాహుల్ గాంధీ జూడో యాత్రని చేపట్టారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి, అధికార దుర్వినియోగంను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ లు, నాయకులు పాల్గొన్నారు.



# పొనుగోడులో ఘనంగా ఉట్లపండుగ

**గరిడేపల్లి, విశాల భారతి :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పొనుగోడు గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టె కార్యక్రమం యాదవ్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. గురువారం ఉట్టి కొట్టె కార్యక్రమం పెద్దగొల్లలు ఘనంగా జరిపారుఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం అధ్యక్షుడు యల్లావుల నాగరాజు, గ్రామ సర్పంచి జోగు సరోజనమ్మ పిచ్చిరెడ్డి, వేణుగోపాలస్వామి గుడి మాజీ చైర్మన్ యల్లావులపిచ్చయ్య, కోడి మల్లయ్య, మన్నెం వేణు యాదవ్ ,రేఖ ,అశోక్ రేఖ నాగరాజ్ మన్నెం నవీన్ యాదవ్ వీరబాబు యల్లావులదుర్గాప్రసాద్ యాదవ్ రేఖ శేఖర్ యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమ సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యం

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు**
**గన్నా చంద్రశేఖర్**

**గరిడేపల్లి , విశాల భారతి :** అవినీతి లేని,స్వార్థము లేని సమ సమాజ నిర్మాణం చేయడమే సిపిఐ పార్టీ లక్ష్యం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో కడియాల అప్పయ్య అధ్యక్షతన జరిగిన సిపిఐ పార్టీ గ్రామ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే తమ బ్రతుకులు మారుతాయని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురయిందని అన్నారు.నీళ్లు,నిధులు నియామకాలు అనే నినాదంతో ఉద్యమించి 14 వందల మంది నవ యువ కిశోరాల ఆత్మ బలిదానంతో సాధించుకున్న తెలంగాణ నేడు ఒక్క కుటుంబం బాగుపడేందుకే ఉపయోగపడిందని అన్నారు. బంగారు తెలంగాణను ఆశించిన ప్రజలకు బాధల తెలంగాణ ఎదురైందని,గత శాసన సభ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని ముఖ్యమంత్రి ప్రకటించి ఐదు సంవత్సరాలు దాటిందని, ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు.57 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి ఆసరా పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని ప్రజలను నమ్మించి వారి ఓట్లతో అధికారంలోకి వచ్చి , ఆ తర్వాత నిలువునా మోసం చేశాడని, బూటకపు వాగ్దానాలతో అబద్ధపు ప్రచారాలతో గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. మళ్లీ కొత్త కొత్త అబద్దాలతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ముందుకు వస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

తెలంగాణలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ తో పొత్తుల కోసం వెంపర్లాడటం లేదని, వామపక్ష పార్టీలు ఐక్యంగా పోటీ చేస్తాయని అన్నారు. బిజెపిని, బి ఆర్ఎస్ ను కట్టడి చేసేలా వామపక్షాల కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, గరిడేపల్లి మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, మహిళా సమాచార్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలక రాజు శ్రీను, సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండు వెంకటేశ్వర్లు, కుందూరు వెంకటరెడ్డి, రావుల సత్యం,అంబటి వెంకటరెడ్డి, దైద ఏసు పాదం,మాతంగి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తిలో కాంగ్రెస్ భారీ బైక్‌ర్యాలీ

**పాలకుర్తి , విశాల భారతి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ తో పాటు పాదయాత్ర నిర్వహించారు.

రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా తలపెట్టిన "హత్ సే హత్ జోడో" కార్యక్రమం విజయవంతమై ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా జనగామ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి గౌడ్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రాజీవ్ చౌరస్తా మీదుగా ఐదు గుళ్ల చౌరస్తా వరకు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని బైక్ ర్యాలీ తో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ" దేశ చరిత్రలోనే సబ్బండ వర్గాలను కలుపుకుంటూ ప్రతి పేదవాని గుండె తలుపులు తడుతూ వారియొక్క సాధక బాధకాలు రాహుల్ గాంధీ ఈ "హత్ సే హత్ జోడో" కార్యక్రమం ద్వారా వినడం జరిగింది అన్నారు. రాబోయే రోజుల్లో వారి యొక్క ఆశలకు అనుకూలంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని రాహుల్ గాంధీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక సేనా అధ్యక్షులు చక్రాల రఘు జిల్లా ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి జిల్లా కార్యదర్శి కారుపోతుల శ్రీనివాస్ జిల్లా సేవాదళ్ ఆర్గనైజర్ గుగ్గిళ్ల ఆదినారాయణ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్ బిసి సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# దాడలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి

**హాజరైన ఎమ్మెల్యే**
**బొల్లం మల్లయ్య యాదవ్**

**కోదాడ, విశాల భారతి:** కోదాడ పట్టణంలోని రంగనాథ స్వామి దేవాలయంలో, యాదవ బజార్లో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని "ఉట్లు కొట్టే పండుగ" ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ యువతి, యువకులు కేరింతలతో శ్రీకృష్ణ జన్మాష్టమిని ఆనందోత్సాహాలతో జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. శ్రీకృష్ణుడి జీవితాన్ని అవలోకనం చేసుకుంటే స్థితప్రజ్ఞులుగా ఎదగవచ్చని ఆయన అన్నారు. భగవద్గీత ద్వారా కర్తవ్యబోధన, లక్ష్య సాధన కోసం ఫలితం ఆశించని స్థితప్రజ్ఞతతో కూడిన కార్యనిర్వహణ వంటి పలు ఆదర్శాలను మానవాళికి అందించిన శ్రీకృష్ణుని కృపాకటాక్షాలు ప్రజలందరికీ అందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉస్తాద్ భగత్ సింగ్ మాసీవ్ యాక్షన్ షెడ్యూల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఉస్తాద్ భగత్ సింగ్' మాస్ ని మెప్పించే బిగ్గెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్‌లు ప్రతిష్టాత్మకంగా రూపొంది స్తున్న ఈ చిత్రంలో కథానాయకుడు ఉపయోగించే ఆయుధాలన్నింటినీ రివీల్ చేస్తూ ఇటీవల దర్శకుడు హరీష్ శంకర్ పోస్టర్‌ను షేర్ చేశారు. పవన్ కళ్యాణ్ ఈరోజు షూట్‌లో జాయిన్ అయ్యారు. కొత్త షెడ్యూల్ మాసీవ్ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. పవన్ కళ్యాణ్ ఖాకీ డ్రెస్‌లో షేడ్స్‌తో స్టైలిష్‌గా కని పిస్తున్నారు. ఈ షెడ్యూల్ కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఆనంద్ సాయి అండ్ టీమ్ మాసీవ్ సెట్‌ని రూపొందించారు. మాస్ పల్స్ తెలిసిన దర్శకుడు హరీష్ శంకర్ మరోసారి మాస్‌ను మెప్పించే సబ్జెక్ట్‌ను ఎంచుకున్నారు. పవన్ కళ్యాణ్‌ను మునుపెన్నడూ చూడని మాస్ అవతార్‌లో టెర్రిఫిక్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రెజెంట్ చేస్తున్నారు.



# రెడ్ హాట్ డ్రస్‌లో అనన్య పాండే

బాలీవుడ్ స్టార్ కిడ్ అనన్య పాండే హీరోయిన్ గా ఈజీగానే ఎంట్రీ దక్కించుకుంది. అయితే తనకు దక్కిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సక్సెస్ లను సొంతం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. హీరోయిన్ గా బాలీవుడ్ లో సినిమాలు చేసిన ఈ అమ్మడు తెలుగు లో విజయ్ దేవరకొండకు జోడీగా లైగర్ సినిమాను చేసిన విషయం తెల్సిందే. లైగర్ సినిమా డిజాస్టర్ గా నిలిచినా కూడా అనన్య పాండే కి గుర్తింపు లభించింది. హీరోయిన్ గా వరుసగా హిందీ సినిమాల్లో నటించాలని ఈ అమ్మడు భావిస్తోంది. ప్రస్తుతానికి సౌత్ సినిమాల విషయం లో ఆసక్తి చూపడం లేదు. హీరోయిన్ గా కంటే సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా అనన్య పాండే కు ఎక్కువగా గుర్తింపు దక్కింది. బాలీవుడ్ సూపర్ స్టార్ సినిమాలో ఈ అమ్మడు నటించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సోషల్ మీడియాలో ఎప్పటిలాగే తాజాగా ఈ అమ్మడు హాట్ ఫోటో షూట్ ను షేర్ చేసింది. ఈసారి రెడ్ హాట్ డ్రెస్ లో అనన్య కన్నుల విందు చేసింది. స్టార్ హీరోయిన్స్ కు ఏమాత్రం తీసి పోకుండా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. అనన్య పాండే ఈ రేంజ్ లో స్కిన్ షో చేస్తూ ఉన్నా కూడా ఎబ్బెట్టుగా కాకుండా చాలా అందంగా అనిపిస్తూ ఉంటుందని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటారు. రెడ్ డ్రెస్ లో నడుము అందాన్ని చూపిస్తూ క్లీ వేజ్ షో చేసిన అనన్య పాండే అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి. మీరు ఒక లుక్కేయండి.

# 'తిరగబడరసామీ' నుంచి పాట విడుదల



యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడ రసామీ'. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కా పురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇదివరకే విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్ , టీజర్ పాజిటివ్ బజ్ ను క్రియేట్ చేశాయి. ఇప్పుడు తిరగబడరసామీ మ్యూజికల్ జర్నీ మొదలైయింది. ఈ చిత్రంలోని 'చాల బాగుందే' పాటని విడుదల చేశారు మేకర్స్. మనసుని హత్తు కునే హార్ట్ ఫుల్ లైవ్లీ మెలోడీగా ఈ పాటని కంపోజ్ చేశారు జెబి. చైతు సత్సంగి, లిప్సిక ఈ పాటని మ్యాజికల్ గా పాడారు. శ్రీమణి అందించిన సాహిత్యం మరో ఆక ర్షణగా నిలిచింది. ఈ పాటలో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటీఫుల్ అండ్ లవ్లీగా వుంది.

# 'స్వయంభూ' కోసం శిక్షణ తీసుకోనున్న హీరో నిఖిల్



హీరో నిఖిల్ సిద్ధార్థ సినిమాల కోసం తన బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారు. కంఫర్ట్ జోన్ లో కాకుండా ఛాలెంజింగ్ పాత్రలను పోషించడానికి ఇష్టపడతారు. నిఖిల్ తన నెక్స్ట్ పాన్ ఇండియా చిత్రం 'స్వయంభూ' కోసం కఠినమైన శిక్షణను పొందబోతున్నారు. యుద్ధం నేపథ్యంలో వుండే చిత్రాల కోసం ఒక నటుడు పూర్తి ప్రొఫెషనల్‌గా ఉండాలి. అన్నిరకాల పోరాట నైపుణ్యాన్ని నేర్చుకోవాలి. 'స్వయంభూ' లో ఒక యోధునిగా కనిపించడానికి నిఖిల్ ఒక నెల రోజుల పాటు కఠినమైన శిక్షణ కోసం వియత్నాం వెళ్లారు. ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్ , గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకుంటున్నారు నిఖిల్. సైగాన్‌లోని కొంతమంది బిగ్గెస్ట్ స్టంట్ మాస్టర్‌లు, టీమ్స్.. యూనిట్లో భాగంగా వుండి, స్వయంభూ యాక్షన్ సీక్వెన్స్‌ల కోసం నిఖిల్ కి శిక్షణ ఇస్తారు. అలాగే నిఖిల్ ఫిజికల్ మేకోవర్ కూడా అవుతున్నారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో ఒక లెజెండరీ యోధుడిగా కనిపించారు. ఇప్పటి వరకు నిఖిల్‌కి ఇది చాలా ఛాలెంజింగ్ రోల్.



# హీరో సిద్ధార్థ్ లాంచ్ చేసిన 'రామన్న యూత్' ట్రైలర్

టాలెంటెడ్ యంగ్ యాక్టర్ అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా "రామన్న యూత్". ఎంటర్ టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫైర్ ఫ్లై ఆర్ట్స్ సంస్థ నిర్మించింది. "రామన్న యూత్" సినిమా ఈ నెల 15న విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ ను హీరో సిద్ధార్థ్ విడుదల చేశారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో రూపొందించిన "రామన్న యూత్" సినిమా ట్రైలర్ బాగుందన్న హీరో సిద్ధార్థ్ ..మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ తెలిపారు. ఈ సందర్భంగా .. హీరో సిద్దార్థ్ మాట్లాడుతూ "రామన్న యూత్" టైటిల్ క్యాచీగా ఉంది. అభయ్ నా ఫేవరేట్ యంగ్ యాక్టర్. తరుణ్ భాస్కర్ షార్ట్ ఫిలింలో అభయ్ యాక్టింగ్ నన్ను బాగా ఆకట్టుకుంది. తరుణ్ కు ఫోన్ చేసి మాట్లాడా. అభయ్ లో మంచి యాక్టర్, రైటర్ ఉన్నాడని చెప్పాడు. ట్రైలర్ చూశాను ఫన్ ఉంది. అలాగే ఫన్ వెనక ఒక ఎమోషన్ ఉంది. నేను థియేటర్ లో ఈ సినిమా చూస్తా. మిమ్మల్ని చూడమని కోరుతున్నా. ఎందుకంటే నేను ఇలా చిన్నవాడిగా ఇండస్ట్రీకి వచ్చాను. ఇలాంటి యంగ్ టాలెంట్ ను ఎంకరేజ్ చేయమని కోరుతున్నా. అన్నారు. హీరో, దర్శకుడు అభయ్ నవీన్ మాట్లాడుతూ మా సినిమా ట్రైలర్ విడుదల చేసిన హీరో సిద్ధార్థ్ గారికి కృతజ్ఞతలు. ఒక ఊరిలో రాజకీయ నాయకుడిగా ఎదగాలని రాజు అనే యువకుడు చేసిన ప్రయత్నాలు అతని జీవితాన్ని ఎలా మార్చాయి అనేది సినిమాలో ఆకట్టుకునేలా చూపిస్తున్నాం. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పొలిటికల్ ఎంటర్ టైనర్ ఇది. ఈ నెల 15న "రామన్న యూత్" చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నాం. ట్రైలర్ లాగే సినిమా కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాం. అన్నారు.



# ప్రగ్యా అందాల ఆరబోత

మెగా హీరో వరుణ్ తేజ్ తో కంచె సినిమాలో హీరోయిన్ గా నటించిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్ మంచి పేరు దక్కించుకుంది. కంచె సినిమా లో ఆమె పోషించిన పాత్రకు గాను మంచి గుర్తింపు దక్కించుకుంది. అందాల ఆరబోత విషయం లో ఈ అమ్మడు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంది. ప్రగ్యా జైస్వాల్ సినిమా ల్లో అదృష్టం కలిసి రాకపోవడంతో ఆకట్టుకోలేక పోయింది. అయితే సోషల్ మీడియాలో హాట్ ఫోటోల కారణంగా రెగ్యులర్ గా వార్తల్లో ఉంటూనే ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు నడుము అందం చూపిస్తూ ఆకట్టుకుంది. ఈ రేంజ్ అందాల ఆరబోత చేస్తూ ఉన్నా కూడా సినిమాల్లో ఆఫర్లు రాకపోవడం ఏంటి పాపం అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా పోటో షూట్ లో ఎల్లో డ్రెస్ లో అందాలతో కవ్విస్తోంది. అదిరి పోయే అందాల ఆరబోతకు ప్రతి ఒక్కరు కూడా నోరు వెళ్లబెడుతూ ఉంటారు. ఆహా ప్రగ్యా అందం ముందు బాలీవుడ్ ముద్దుగుమ్మల అందం కూడా దిగదుడుపే అన్నట్లుగా ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# 22న సిద్ధమైన రుద్రంకోట

సీనియర్ నటి జయలలిత సమర్పకులుగా వ్యవహరిస్తూ ఓ కీలక పాత్రలో నటిస్తున్న చిత్రం `రుద్రంకోట`. ఏఆర్ కె విజువల్స్ పతాకంపై రాము కోన దర్శకత్వంలో అనిల్ ఆర్కా కండవల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్, విభీష, రియా హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 22న స్క్రీన్ మాక్స్ పిక్చర్స్ సంస్థ ద్వారా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరో, నిర్మాత అనిల్ ఆర్క కండవల్లి మాట్లాడుతూ...'' శ్మశాన వాటికలో పెరిగి పెద్దైన ఓ యుకుడి ప్రేమకథా చిత్రమిది. భద్రాచలం దగ్గర రుద్రంకోట అనే ఊరి నేపథ్యంలో కథ నడుస్తుంది. ఇప్పటి వరకు ఎవరూ చూపించని అంశాలను మా చిత్రంలో చూపిస్తున్నాము. ఇందులో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలుంటాయి. సీనియర్ నటి జయలలిత గారు సమర్పకులుగా వ్యవహరిస్తూ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో నటించారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.